**విలేఖరులు కావలెను**

ప్రత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:77 | శనివారం అక్టోబరు 11 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00





## సంక్షేమ హాస్టళ్లలో సమస్యలకు తక్షణం చెక్

### రూ. 60 కోట్ల ఎమర్జెన్సీ ఫండ్స్ విడుదల సిఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం

హైదరాబాద్,అక్టోబర్ 10 :
సంక్షేమ హాస్టళ్లలో తరచూ వస్తున్న సమస్యలకు తక్షణం చెక్ పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే రెసిడెన్షియల్ స్కూళ్లు, కాలేజీల్లో తరచూ ఏదో ఒక సమస్య ఉత్పన్నమవుతుంది. ఈ నేపథ్యంలో వాటికి చెక్ పెట్టేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం కీలక నిర్ణయం తీసుకున్నారు. అందులో భాగంగా ప్రభుత్వ వెల్ఫేర్ సొసైటీ స్థాయి హాస్టల్స్‌లోని సమస్యలను పరిష్కరించేందుకుగాను రూ. 60 కోట్ల ఎమర్జెన్సీ ఫండ్స్‌ను ఆయన విడుదల చేశారు. ఒక్కో ఎస్సీ, బీసీ సొసైటీకి రూ. 20 కోట్లు.. అలాగే ఎస్టీ, మైనార్టీ సొసైటీలకు రూ. 10 కోట్ల చొప్పున ఫండ్స్ రిలీజ్ చేశారు. ఈ ఎమర్జెన్సీ ఫండ్స్ వినియోగించే అధికారాన్ని సొసైటీ సెక్రటరీకి దాఖలు పడేలా జారీ చేసిన ఆదేశాల్లో స్పష్టం చేశారు. హాస్టల్స్‌లోని సమస్యల సత్వర పరిష్కారం కోసం ఈ తరహా ప్రత్యేక ఫండ్స్‌ను సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేశారు. అయితే రాష్ట్ర వ్యాప్తంగా వివిధ గురుకులాలు, హాస్టళ్లలో తరచూ సమస్యలు వెలుగులోకి వస్తున్నాయి. అవి మీడియా, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీంతో ప్రతిపక్షాలు స్పందించి.. నిధుల లేమి వల్లే ఈ తరహా ఘటనలు చోటు చేసుకుంటున్నాయంటూ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారు. అంటే ఫిజికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఫుడ్, హెల్త్, టీచింగ్ తదితర సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం వైపు నుంచి నిధులు కోసం ఎదురు చూడకుండా ఉండేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఈ వినూత్న ఆలోచన చేసినట్లు తెలుస్తుంది.

### పోర్టులు, ఎయిర్‌పోర్టులతో రాష్ట్ర

# సర్వతోముఖాభివృద్ధి

- విశ్వసముద్ర గ్రూప్ ప్రాజెక్టుల ప్రారంభంలో సీఎం చంద్రబాబు కీలక ప్రకటన
- ఇథనాల్ ప్లాంట్లతో పర్యావరణానికి మేలు, పాడి రైతులకు ఆర్థికాభివృద్ధి
- కృష్ణపట్నం, రామాయపట్నం, దుగరాజపట్నం పోర్టులు జిల్లా అభివృద్ధికి కీలకం
- దగదర్తి విమానాశ్రయం త్వరలోనే వస్తుంది, బీపీసీఎల్ రిఫైనరీ, క్రిబ్ కో ప్లాంట్లు రాబోతున్నాయి
- నెల్లూరు జిల్లాలో సోమశిల, కండలేరు ప్రాజెక్టుల్లో నీటి నిల్వలకు భవిష్యత్తులో హామీ
- రూ. 88 వేల కోట్లతో విశాఖలో దేశ చరిత్రలోనే అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్
- గోవుల సంరక్షణకు ప్రత్యేక గోశాల, 'పవర్ ఆఫ్ బుల్' విధానంలో విద్యుత్ ఉత్పత్తి



పోర్టులు, ఎయిర్‌పోర్టులతో రాష్ట్రం ఆర్థికాభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శుక్రవారం నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలంలోని ఈదగాలి గ్రామంలో విశ్వసముద్ర గ్రూపునకు చెందిన ఇథనాల్ ప్లాంట్, నంద గోకులం లైఫ్ స్కూల్, సేవ్ ద బుల్, పవర్ ఆఫ్ బుల్ ప్రాజెక్టులను ముఖ్యమంత్రి ప్రారంభించి, పరిశీలించారు.
ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, నెల్లూరు జిల్లాలో ఇప్పుడు పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలకు సంబంధించిన ప్రాజెక్టులతో పాటు కీలక పరిశ్రమలు వచ్చాయని తెలిపారు. కృష్ణపట్నం, రామాయపట్నం, దుగరాజపట్నం పోర్టులు జిల్లా అభివృద్ధికి కీలకంగా మారతాయని, దగదర్తి విమానాశ్రయం త్వరలోనే వస్తుందన్నారు. బీపీసీఎల్ గ్రీన్ ఫీల్డ్ రిఫైనరీ, క్రిబ్ కో గ్రీన్ ఎనర్జీ ప్లాంట్లు కూడా రాబోతున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రగతిలో, ఆర్థికాభివృద్ధిలో నెల్లూరు జిల్లా కీలక పాత్ర పోషిస్తోందన్నారు.

2లో..



### రాహుల్‌గాంధీ ప్రధాని కావడమే నాకు ముఖ్యం – మాజీ ఎంపీ అంజన్‌కుమార్

హైదరాబాద్:
జూబ్లీహిల్స్ కాంగ్రెస్ టికెట్ దక్కకపోవడంతో అలకబూనిన మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్‌ను ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ బుజ్జగించారు. అంజన్‌కుమార్ ఇంటికి వెళ్లి ఆయనతో మాట్లాడారు. ఏ పరిస్థితుల్లో టికెట్‌ను వేరే వాళ్లకు కేటాయించాల్సి వచ్చిందనే విషయాన్ని ఆయనకు వివరించారు. అనంతరం అంజన్‌తో పాటు పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు.

2లో



### ఫిలిప్పీన్స్‌లో భారీ భూప్రకంపనలు

సునామీ హెచ్చరికలను జారీ

న్యూఢిల్లీ,అక్టోబర్10:
ఫిలిప్పిన్స్‌లో భారీ భూప్రకంపనలు చోటుచేసుకున్నాయి. భూ ప్రకంపనల తీవ్రత రిక్టార్ స్కేలుపై 7.4 మాగ్నిట్యూడ్‌గా నమోదు అయింది. శుక్రవారం ఉదయం ఫిలిప్పిన్స్ దేశంలోని పలు ప్రాంతాల్లో భూప్రకంపనలు వచ్చాయి. మిండనావోలోని కోస్టల్ ఏరియాలోనూ వరసగా భూ ప్రకంపనలు చోటుచేసుకున్నాయి.

## బంజారాహిల్స్ వద్ద హైడ్రా భారీ ఆపరేషన్

» 5 ఎకరాల్లో ఆక్రమణల తొలగింపు » భూమి విలువ 750 కోట్లు ఉంటుందని అంచనా



2లో..

### బిసి రిజర్వేషన్ల బిల్లులో

## అసలు దోషి బిజెపి

» బిల్లుకు అడ్డుపడిందే బిజెపి అన్న కూనంనేని



2లో..

హైదరాబాద్,అక్టోబర్10 :
బీసీ రిజర్వేషన్ల అంశంలో అసుల దోషి బిజెపి అని సిపిఐ ఆరోపించింది. ఈ బిల్లును తొక్కి పెట్టడంలో బిజెపి పాత్ర ఉందన్నారు. దీనిపై హైకోర్టు స్టే ఇవ్వడంతో భాజపా, భారత రాష్ట్ర సమితి నేతలు సంబరాలు చేసుకుంటున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. వారికి కనీసం బాధ కూడా లేదని విమర్శించారు. ఇది ప్రభుత్వంపై ద్వేషమా.. బీసీలపై ప్రేమ లేదా? అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కూనంనేని మాట్లాడారు. అసెంబ్లీలో మద్దతు తెలిపి ఇప్పుడు సన్నాయి నొక్కులు ఎందుకన్నారు. బీసీ బిల్లుకు మేం మద్దతిచ్చాం.. కేసులో కూడా ఇంప్లీడ్ అయ్యాం. మీరెందుకు కాలేదని కూనంనేని ప్రశ్నించారు. సుప్రీంలో 50శాతం దాటొద్దని తీర్పు ఉంది.




## కొట్లాడడమే జాగృతి లక్ష్యం

» ఇచ్చిన హామీల కోసం ప్రభుత్వంతో పోరాటం

» జాగృతి అధ్యక్షురాలు కవిత పిలుపు

హైదరాబాద్,అక్టోబర్ 10 :
జాగృతిలో చేరడమంటే బతుకమ్మ ఆడినట్లు ఉంటుందని.. అదే విధంగా పిడికిలెత్తి పోరాటం చేయాల్సి ఉంటుందని ఆ సంస్థ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. పోరాటాలు జాగృతి రక్తంలోనే ఉన్నాయని అన్నారు. తెలంగాణ పోరాటంలో అగ్రభాగాన నిలబడ్డామని అన్నారు. శుక్రవారం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని కార్యాలయంలో పలువురు తెలంగాణ జాగృతిలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి తమ సంస్థలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆడబిడ్డలకు రూ.2,500 నెలకు ఇస్తామని మోసం చేసిందని.. అందుకోసం కొట్లాడాలంటూ సంస్థలోని సభ్యులకు ఆమె పిలుపు నిచ్చారు. ప్రసవం కోసం ఆస్పత్రులకు వెళ్లిన మహిళలకు గతంలో కేసీఆర్ కిట్ వచ్చేదని గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అది కూడా ఆగిపోయిందంటూ రేవంత్ సర్కార్‌పై మండిపడ్డారు.

2లో

### బిసి రిజర్వేషన్లపై

## చిత్తశుద్ధిలేని కాంగ్రెస్

### ప్రజాక్షేత్రంలో పరువు తీసుకుందన్న ఈటెల



2లో..

కరీంనగర్,అక్టోబర్10 :
బీసీల పట్ల కాంగ్రెస్‌కు నిజాయితీ, చిత్తశుద్ధి లేదని బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ పరువు తీసుకుందన్నారు. కాంగ్రెస్ ఇంత మూర్ఖంగా వ్యవహరిస్తుందని ఎవరూ అనుకోలేదని ఆయన అన్నారు. తెలంగాణ ప్రజలను రేవంత్ రెడ్డి వంచించారని మండిపడ్డారు. కాంగ్రెస్‌కు సలహాలు ఇచ్చింది ఎవరో అర్థం కాలేదని తెలిపారు. బీసీ రిజర్వేషన్ అంశం రాజ్యాంగానికి సంబంధించినదన్నారు.



మిగతాది 2లో

## డీజీపీ ఎదుట లొంగిపోయిన ముగ్గురు సీనియర్ మావోయిస్టు లీడర్లు

## బిసిలను మోసం చేసిన కాంగ్రెస్, బిఆర్ఎస్

» మోసం చేయడంలో ఇద్దరి జీన్స్ ఒక్కటే

» జూబ్లీహిల్స్‌లో గెలిచి మోడీకి గిఫ్ట్‌గా ఇస్తాం

» పార్టీ నేతల సమావేశంలో బిజెపి అధ్యక్షుడు రామ్

హైదరాబాద్,అక్టోబర్10:
బీసీలను బిఆర్ఎస్, కాంగ్రెస్ మోసం చేశాయని భాజపా తెలంగాణ అధ్యక్షుడు రామచందర్‌రావు విమర్శించారు. కాంగ్రెస్, బీ ఆర్ఎస్ జీన్స్ ఒక్కటేనని ఎద్దేవా చేశారు. నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో గ్రేటర్ పరిధి జిల్లాల సమావేశం నిర్వహించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ప్రచారం, అనుసరించాల్సిన వ్యూహాలపై నేతలకు దిశానిర్దేశర చేశారు.

2లో

# బిసిలను మోసం చేసిన కాంగ్రెస్, బిఆర్ఎస్

మొదటిపేజీ తరువాయి
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భాజపాతోనే బీసీలకు న్యాయం జరుగుతుందనే నిర్ణయానికి ప్రజలు కూడా వచ్చారన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుస్తామనే నమ్మకం తమకు ఉందని చెప్పారు. నగరాన్ని ప్రపంచానికే తలమానికంగా మారుస్తామని భారత రాష్ట్ర సమితి గతంలో చెప్పింది.. కానీ అందుకు అనుగుణంగా ఎలాంటి ముందడుగు పడలేదు. కాంగ్రెస్ కూడా అధికారంలోకి రావడానికి ఎన్నో హామీలు ఇచ్చింది. ఓట్ల కోసం ఈ రెండు పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాలకు దిగాయి. రెండు మూడు రోజుల్లో అభ్యర్థిని ఖరారు చేస్తాం. ఈ ఉప ఎన్నికలో గెలిచి ప్రధాని మోదీకి గిఫ్ట్‌గా ఇవ్వాలి. రేపటి నుంచి కార్యకర్తలు, నేతలు జూబ్లీహిల్స్‌లో ప్రచారం చేయాలి. కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి లోపాయికారీ ఒప్పందాన్ని తిప్పికొట్టాలని రామచందర్‌రావు కోరారు. బీసీ రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేస్తోందని రాంచందర్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా తెలంగాణ రాష్ట్రంలో సిద్ధంగా ఉన్నామని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో తాము గెలుస్తామని పూర్తి నమ్మకం ఉందని, ప్రజలపై విశ్వాసం ఉందని ఉద్ఘాటించారు. విశ్వనగరం పేరుతో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు నగర ప్రజలను నిలువునా దోపిడీ చేస్తున్నాయని ఆక్షేపించారు. వర్షం వస్తే ప్రాణాలు పోయే పరిస్థితులు నగరంలో ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఎర్రగడ్డలో కాలనీల మధ్య ముస్లింలకు శ్మశాన వాటికలు ఎలా కేటాయిస్తున్నారు..? అని ప్రశ్నల వర్షం కురిపించారు. హిందూ దేవాలయాలని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కూల్చేస్తోందని ఆరోపించారు. నగరంలో హిందువులకు రక్షణ లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రేపటి నుంచి బీజేపీ శ్రేణులు ప్రతి ఒక్కరూ జూబ్లీహిల్స్‌లో గ్రౌండ్ లెవల్లోకి వెళ్లాలని దిశానిర్దేశం చేశారు. గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మార్గనిర్దేశం చేశారు. బీసీలను బీఆర్ఎస్, కాంగ్రెస్ మోసం చేశాయని ధ్వజమెత్తారు. బీజేపీ వల్లే బీసీలకు న్యాయం జరుగుతోందని ప్రజలు కూడా ఈ నిర్ణయానికి వచ్చారని చెప్పుకొచ్చారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో తాము గెలుస్తామనే పూర్తి నమ్మకం ఉందని రాంచందర్ రావు ఉద్ఘాటించారు. ఈ సమావేశానికి రాంచందర్ రావు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్, అభయ్ పాటిల్, చంద్రశేఖర్ తివారీ, ఎంపీలు, ఎమ్మెల్సీలు, గ్రేటర్ హైదరాబాద్ జిల్లాల అధ్యక్షులు, రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కమిటీల సభ్యులు హాజరయ్యారు. ఈ సమావేశంలో జూబ్లీహిల్స్ అభ్యర్థి ఎంపిక, ప్రచార కార్యక్రమాలు, గెలుపు వ్యూహాలపై చర్చించారు.

## బిసి రిజర్వేషన్ల బిల్లులో అసలు దోషి బిజెపి

మొదటిపేజీ తరువాయి
9వ షెడ్యూల్‌లో పెట్టడం ద్వారా తమిళనాడులో ప్రత్యేక పరిస్థితుల్లో అంతకంటే ఎక్కువ రిజర్వేషన్లు అమలుచేశారు. రాజ్యాంగాన్ని సవరించే అవకాశం కేంద్రానికి ఉన్నా చేయడం లేదు. దీనికి బాధ్యత మొత్తం భాజపా పైనే ఉందన్నారు. కానీ డొంకతిరుగుడు రాజకీయాలతో ప్రజలను పార్టీ నేతలు గందరగోళానికి గురిచేస్తున్నారని కూనంనేని మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో దోషి భాజపా.. వాళ్లకు మద్దతిస్తోంది భారత రాష్ట్ర సమితి. అన్ని పార్టీల నేతలను దిల్లీకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కాంగ్రెస్‌పై ఉంది. అవసరమైతే.. అన్ని పార్టీలతో జంతర్ మంతర్ వద్ద ధర్నా ఏర్పాటు చేయాలన్నారు. ఈ బిల్లు ఆమోదం పొందితే రిజర్వేషన్ల విషయంలో దేశవ్యాప్తంగా ముందడుగు పడుతుందని కూనంనేని సాంబశివరావు అన్నారు. అలాగే బిజెపి నయవంతచక రాజకీయాలను ఎండగట్టాల్సి ఉందన్నారు.

## ఫిలిప్పిన్స్‌లో భారీ భూప్రకంపనలు

మొదటిపేజీ తరువాయి
వాటి తీవ్రత రిక్టార్ స్కేలుపై 2.6 మాగ్నిట్యూడ్, 4.9 మాగ్నిట్యూడ్‌గా నమోదు అయింది. భూప్రకంపనలకు ముందు 'ది పసిఫిక్ సునామీ వార్నింగ్ సెంటర్' ఫిలిప్పిన్స్‌కు సునామీ హెచ్చరికలను జారీ చేసింది. 10 అడుగుల మేర అలలు ఎగిసిపడే అవకాశం ఉందని తెలిపింది. అయితే, భూప్రకంపనలు రావటంతో సునామీ హెచ్చరికలను ఎత్తివేసింది. ప్రస్తుతం భూప్రకంపనలకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఓ వీడియోలో.. భూప్రకంనల కారణంగా రోడ్డుపై ఉన్న వాహనాలు, స్థంభాలపై ఉన్న తీగలు వేగంగా ఊగుతూ ఉన్నాయి. జనం వాహనాలు ముందుకు పోనివ్వకుండా రోడ్డుపైనే నిలిపేశారు. ఫిలిప్పిన్స్‌లో భూప్రకంపనల కారణంగా ఇండోనేషియాలోని తలౌద్ ఐలాండ్స్, నార్త్ సులవేసిలలో మైనర్ సునామీలు వచ్చాయి. మైనార్ సునామీల కారణంగా అలలు 3.5 సెంటీ మీటర్ల నుంచి 17 సెంటీ మీటర్ల ఎత్తు వరకు ఎగిసిపడ్డాయి. ఈ విషయాలను ఇండోనేషియా ఎర్త్‌క్వాక్ అండ్ సునామీ సెంటర్ అధికారికంగా వెల్లడించింది.

## కొట్లాడడమే జాగృతి లక్ష్యం

మొదటిపేజీ తరువాయి
అడబిడ్డలకు కిట్ల సాధన కోసం ప్రభుత్వంపై కొట్లాడాలని సూచించారు. పేదింటి బిడ్డ పెళ్లికి ఇస్తానన్న తులం బంగారం కోసం కొట్లాడుదామన్నారు. ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలంటూ గ్దదెనెక్కి కనీసం ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. ముఖ్యంగా బీసీ బిల్లు తెస్తామని.. తీసుకు రాలేనందుకు కు జాగృతి ఆధ్వర్యంలో కొట్లాడదామని పేర్కొన్నారు. జాగృతి అంటేనే పోరాటాల జెండా.. జాగృతి అంటేనే విప్లవాల జెండా అంటూ ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అభివర్ణించారు. ప్రజా సమస్యల పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తామని కవిత స్పష్టం చేశారు.

## బ్రిటన్ మాజీ ప్రధాని రిషీ సునాక్ కొత్త అవతారం

### మైక్రోసాఫ్ట్ సలహాదారుగా బాధ్యతలు

భారత సంతతికి చెందిన బ్రిటన్ మాజీ ప్రధాని రిషి సునాక్ తాజాగా మైక్రోసాఫ్ట్ సలహాదారుగా నియమితులయ్యారు. మైక్రోసాఫ్ట్‌తో పాటు ఏఐ సంస్థ ఆంత్రోపిక్‌కు కూడా ఆయన సలహాదారుగా వ్యవహరించనున్నారు. ఏఐ రంగంలో రెండు సంస్థలకు మార్గనిర్దేశనం చేసినందుకు గానూ పారితోషికం కూడా తీసుకోనున్నారు. బ్రిటన్ ప్రధాని బాధ్యతల నుంచి తప్పుకున్న తర్వాత.. టెక్ రంగంవైపు రిషి సునాక్ మళ్లడం ఇదే తొలిసారి. ఇక రిషి సునాక్ నియామకానికి బ్రిటన్‌కు చెందిన అడ్వైజరీ కమిటీ ఆన్ బిజినెస్ అపాయింట్‌మెంట్స్ (ఏసీఓబీఏ) అనుమతించింది. బ్రిటన్ ప్రధానిగా ఉన్న సమయంలో ఆయన 2023లో ఏఐ భద్రతకు సంబంధించి గ్లోబల్ సమావేశాన్ని నిర్వహించారు. ఇక బ్రిటన్ ప్రధానిగా సేవలందించినందుకు రిషి సునాక్ విధులకు సంబంధించి ఏసీఓబీఏ పలు నిబంధనలు విధించింది. వీటి ప్రకారం, ఆయన మైక్రోసాఫ్ట్, ఆంత్రోపిక్ తరఫున బ్రిటన్ ప్రభుత్వంతో చర్చలు, లాబీయింగ్ వంటివి చేయకూడదు. బ్రిటన్ ప్రధానిగా చేసిన సమయంలో తనకు తెలిసిన కీలక సమాచారాన్ని ప్రస్తుత విధుల్లో వినియోగించకూడదు. బ్రిటన్ ప్రభుత్వ పరిధిలోని మైక్రోసాఫ్ట్ లేదా ఆంత్రోపిక్ వ్యవహారాల్లో జోక్యం చేసుకోకూడదు. బ్రిటన్ ప్రభుత్వంలో కీలక బాధ్యతలు నిర్వహించిన వారు ప్రైవేటు రంగంలోకి ప్రవేశించినప్పుడు ఎలాంటి చిక్కులు రాకుండా ప్రభుత్వం ఈ నిబంధనలను రూపొందించింది.

## బిసి రిజర్వేషన్లపె చిత్తశుద్ధిలేని కాంగ్రెస్

మొదటిపేజీ తరువాయి
రేవంత్ రెడ్డికి సత్తా ఉంటే.. ఢిల్లీలో ధర్నా ఎందుకు చేశారో తెలియదన్నారు. కాంగ్రెస్ నేతలు చెంపలేసుకుని.. ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే జరిపించాలని పట్టుబడ్డారు. హామీ ఇచ్చే ముందు కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో ఉందో తెలియదా అని ప్రశ్నించారు. ఎన్నికల్లోపు పాత సర్పంచ్‌లకు వెంటనే బిల్లులు చెల్లించాలని ఎంపీ డిమాండ్ చేశారు. 'హుజురాబాద్‌లో బీ ఫామ్స్ నేనే ఇస్తా.. ఇక్కడ నేను 25 ఏళ్లుగా లీడర్‌ను.. నేను కాకుండా బీ ఫామ్స్ ఇంకెవరు ఇస్తారు' అని బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ ప్రశ్నించారు.

## వసతిగృహంలో బాలురకు అస్వస్థత ఆస్పత్రిలో పరామర్శించిన మంత్రి సవిత

పెదనందిపాడు మండలంలోని అన్నపర్రు బీసీ బాలుర వసతి గృహంలో కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురై గుంటూరు జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థులను మంత్రి సవిత పరామర్శించారు. విషయం తెలియగానే అధికారులు అప్రమత్తమై విద్యార్థులకు సత్వరమే వైద్యం అందించే ఏర్పాట్లు చేశారన్నారు. 17 మంది కోలుకొని ఇళ్లకు వెళ్లిపోయారని, పెదనందిపాడులో 17 మంది విద్యార్థులకు చికిత్స అందిస్తున్నారని వివరించారు. జ్వరంతో బాధపడుతున్న 16 మందిని జీజీహెచ్‌కు తీసుకొచ్చి వైద్యం అందిస్తున్నట్టు తెలిపారు. ఘటనపై విచారణ జరుపు తున్నామని.. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి చెప్పారు. హాస్టల్లో సౌకర్యాల విషయంలో ఎలాంటి ఇబ్బంది లేదని పేర్కొన్నారు. రాత్రి సమయంలో వసతి గృహంలో ఉండాల్సిన వా÷-డ్గ÷న్ లేరని.. అయినా సిబ్బంది స్పందించారని పత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు తెలిపారు.

## ధర్నా చేసిన రైతులపై థర్డ్ డిగ్రీ ప్రయోగం

### పోలీసులపై చర్యలకు మానవహక్కుల కమిషన్ ఆదేశం

దామరచర్ల మండలం వాడేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో యూరియా కోసం ధర్నా చేసినందుకు గిరిజన రైతు సాయి సిద్దును పోలీసులు విచక్షణారహితంగా కొట్టిన విషయం తెలిసిందే. అయితే అతనిపై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించారని, సాయి సిద్దు భార్యను కులం పేరుతో దూషించారని జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు సామాజికవేత్త రేవంత్ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు విచారణ చేపట్టిన జాతీయ మానవ హక్కుల కమిషన్ పోలీసులపై చర్యలు తీసుకుంది. సాయి సిద్దుపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి, కానిస్టేబుల్‌ను వెంటనే విధుల నుంచి తొలగించాలని ఎస్పీకి మానవ హక్కుల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. ఈ సంఘటనపై వెంటనే ఉన్నత స్థాయి విచారణ చేపట్టి, బాధ్యులైన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని వెల్లడించింది.

## బంజారాహిల్స్ వద్ద హైడ్రా భారీ ఆపరేషన్

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్,అక్టోబర్10 :
హైడ్రా మరో భారీ ఆక్రమణను తొలగించింది. బంజారాహిల్స్‌లో ఆక్రమణలను హైడ్రా తొలగించి, 5 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంది. రూ.750 కోట్ల విలువైన భూమిగా అధికారులు గుర్తించారు. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 10లో ఆక్రమణలను గుర్తించిన హైడ్రా శుక్రవారం బారీ బందోబస్తు మధ్య తొలగించింది. గతంలో ప్రభుత్వం 5 ఎకరాల్లో 1.20 ఎకరాలను జలమండలికి కేటాయించింది. ఈక్రమంలో 1.20 ఎకరాలతో పాటు మొత్తం 5 ఎకరాల భూమి తనదంటూ పార్థసారథి అనే వ్యక్తి కోర్టుకెక్కాడు.చుట్టూ ఫెన్సింగ్ వేసి బౌన్సర్లతో పాటు వేటకుక్కలతో కాపలా పెట్టాడు. కోర్టులో వివాదం ఉండగా మొత్తం భూమిని తన అధీనంలోకి తీసుకొని అందులో షెడ్లు నిర్మించాడు. ప్రభుత్వ భూమిని అడ్డాగా చేసుకుని భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు జలమండలి, రెవెన్యూ అధికారులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. ఇక్కడ వాటర్ రిజర్వాయర్ నిర్మించాలనే జలమండలి ప్రయత్నాలను పార్థసారథి అడ్డుకున్నాడు. ఫేక్ సర్వే నంబర్ (403/52)తో ప్రభుత్వ భూమిని కొట్టేసే ప్రయత్నం చేశాడు. ఈ మేరకు పార్థసారథిపై బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌లో 4 క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. వాస్తవానికి 403 సర్వే నంబర్‌లో ప్రభుత్వ భూమి ఉంటే.. 403/52తో ఆక్రమణలకు పాల్పడినట్లు అధికారులు నిర్ధరించారు. అన్ రిజిస్టర్డ్ సేల్ డీడ్‌తో 5 ఎకరాల ప్రభుత్వ భూమి తనదంటూ పార్థసారథి క్లెయిమ్ చేస్తున్నట్లు గుర్తించారు. ఈక్రమంలో షేక్‌పేట రెవెన్యూ అధికారుల లేఖ మేరకు భారీ బందోబస్తు మధ్య శుక్రవారం హైడ్రా అధికారులు ఆక్రమణలను తొలగించారు. ఆక్రమణదారు వేసిన ఫెన్సింగ్‌తో పాటు లోపల ఉన్న షెడ్లను హైడ్రా తొలగించింది. 5 ఎకరాల చుట్టూ కొత్తగా ఫెన్సింగ్ ఏర్పాటు చేసి.. ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ బోర్డులను ఏర్పాటు చేసింది. బంజారాహిల్స్‌లోని బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి సమీపంలో ఆక్రమణకుగురైన ఐదు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని హైడ్రా గుర్తించింది. ఈ నేపథ్యంలో రంగంలోకి దిగిన అధికారులు స్థలాన్ని పరిశీలించి ఆక్రమణలను తొలగించాలని నిర్ణయం తీసుకున్నారు. దీంతో, శుక్రవారం ఉదయం హైడ్రా అధికారులు అక్కడికి చేరుకుని అక్రమ నిర్మాణాలను తొలగించారు. భారీ పోలీసు బందోబస్తు నడుమ హైడ్రా సిబ్బంది కూల్చివేతలు చేపట్టారు. కాగా, వీఆర్ ఇన్‌ఫ్రా పార్థసారథి, ఆయన కుమారుడు విజయ్ భార్గవా భూమిని కబ్జా చేసినట్టు తెలిసింది

## పోర్టులు, ఎయిర్‌పోర్టులతో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి



మొదటిపేజీ తరువాయి
సోమశిల, కండలేరు లాంటి మంచి ప్రాజెక్టులు జిల్లాలో ఉన్నాయని, భవిష్యత్తులో నీటి కొరత లేకుండా ఈ ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు ఉంచుతామని ముఖ్యమంత్రి చెప్పారు.

**ఆర్థికాభివృద్ధికి, పర్యావరణానికి మేలు:**
ఏ ప్రాజెక్టులు చేపట్టినా రాష్ట్రానికి ఆర్థికంగా ఉపయోగపడడంతో పాటు పర్యావరణ హితంగా ఉండాలని, ఈ దిశగానే విశ్వసముద్ర మూడు ప్రాజెక్టులు చేపట్టిందని తెలిపారు. 24 ఎకరాల్లో ఏర్పాటైన విశ్వసముద్ర బయో ఎనర్జీ ఇథనాల్ ప్లాంట్ రోజుకు 200 కిలోలీటర్ల ఇథనాల్ ఉత్పత్తి చేస్తోందని, దీని కోసం పాడైన బియ్యం, నూకలు, పంట వ్యర్థాల కొనుగోలు చేస్తూ రైతులకు మేలు జరుగుతోందన్నారు.

**పశు సంపద సంరక్షణ:**
పశు సంపదను కాపాడేందుకు కొత్త ప్రయోగం చేయటం అభినందనీయమని తెలిపారు. ఒంగోలు జాతి పశువులను సంరక్షించడానికి ప్రత్యేకంగా గోశాల ఏర్పాటు చేయడమే కాకుండా, శాస్త్రీయ పద్దతుల్లో పునరుత్పత్తికి చింతా శశిధర్ ఫౌండేషన్ పనిచేస్తోందన్నారు. 'పవర్ ఆఫ్ బుల్' అనే విధానంలో విద్యుత్పత్తి చేపట్టడం వినూత్న ప్రక్రియ అని, ఈ విద్యుత్తులో 5 కిలోవాట్లను ఇన్ హౌస్ అవసరాలకు వినియోగించుకుంటున్నారని తెలిపారు. నంద గోకులం లైఫ్ స్కూల్ ద్వారా ప్రతిభ కలిగిన, ఆర్థికంగా వెనుకబడిన వారికి ఉత్తమ విద్యను అందిస్తున్నారని, సమాజానికి తిరిగి ఇవ్వడమే పీ4 విధానంలో ముఖ్యమైన అంశమని ముఖ్యమంత్రి వివరించారు.

**భవిష్యత్తులో భారీ పెట్టుబడులు:**
విశాఖలో రూ. 88 వేల కోట్లతో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కోసం కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నామని, ఇది దేశ చరిత్రలోనే అతిపెద్ద పెట్టుబడి అని తెలిపారు. 2047 నాటికి భారత్ నెంబర్ 1 ఆర్థిక వ్యవస్థగా తయారవుతుందని, ఏపీ దేశంలోనే నెంబర్ 1 రాష్ట్రంగా ఉంటుందని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు ప్రభాకర్ రెడ్డి, బీదా మస్తాన్ రావు, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తదితరులు పాల్గొన్నారు.

## పిపిపి మోడల్ కూడా తెలియని మాజీ సిఎం

### జగన్ తీరుపై మండిపడ్డ పట్టాభి

మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి నర్సీపట్నం వెళ్లి గోడలు, ముళ్ల చెట్లు, పిచ్చి మొక్కలు చూసి వచ్చారని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ విమర్శించారు. వాటిని చూసి ఆహా.. ఓహో.. అంటూ ప్రజల్ని మోసం చేసే విధంగా డ్రామాలు ఆడారని ఆరోపించారు. పీపీపీ మోడల్ అంటే ప్రైవేట్‌కి అమ్మేయడం కాదు.. పనుల్లో ప్రైవేట్ సహకారం మాత్రమే ఉంటుందని పేర్కొన్నారు. కాలేజీల నియంత్రణ అంతా ప్రభుత్వం చేతుల్లోనే ఉంటుందని పట్టాభిరామ్ స్పష్టం చేశారు.
వైద్య విద్యలో నాణ్యత పెంచడం, పేదలకు అవకాశం ఇవ్వడమే పీపీపీ మోడల్ ఉద్దేశ్యమని కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తెలిపారు. పీపీపీ పద్ధతిలో ప్రతి మెడికల్ కాలేజీలో 50? సీట్లు పేద విద్యార్థులకే కేటాయిస్తా మని పేర్కొన్నారు. అలాగే.. పేద విద్యార్థులకు అదే కేటాగిరి కింద రూ.15 వేల కేటాయించబడతాయని చెప్పారు. పీపీపీ పద్ధతిని నేషనల్ మెడికల్ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ అభిజాత్ సేట్ సమర్థించారని గుర్తు చేశారు. వైద్య విద్యను ముందుకు తీసుకువెళ్లాలంటే పీపీపీ సరైన దారి అని ఎన్ఎంసీ స్పష్టం చేసిందని వెల్లడించారు. పీపీపీ కాలేజీల ద్వారా పేద విద్యార్థులకు తక్కువ ఫీజుతో మెడికల్ చదివే అవకాశం కలుగుతోందని పట్టాభిరామ్ ఆశాభావం వ్యక్తం చేశారు. జీవో నెం.108 విడుదల చేసింది జగన్ ప్రభుత్వమే అని గుర్తు చేశారు. అదే జీవోను కూటమి ప్రభుత్వం కొనసాగిస్తోందని తెలిపారు. గత ప్రభుత్వ జీవో ప్రకారమే జరుగుతున్న పనుల్ని వైసీపీ నేతలు కుట్రపూరితంగా అడ్డుకుంటున్నారని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మండిపడ్డారు.

## శబరిమల బంగారం మాయం ఘటన

### దృష్టి మరల్చేందుకు సినీ ప్రముఖుల ఇళ్లపై దాడులు

**కేంద్రమంత్రి సురేశ్ గోపి సంచలన వ్యాఖ్యలు**
కేరళలోని శబరిమల ఆలయంలోని బంగారు విగ్రహాల తాపడం బరువు తగ్గడంఇటీవల వివాదాస్పదమైన నేపథ్యంలో, ఈ ఘటనపై నటుడు, కేంద్ర మంత్రి సురేశ్ గోపి మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. శబరిమల అంశం నుంచి దృష్టి మళ్లించేందుకే సినీ ప్రముఖుల ఇళ్లపై దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. పాలక్కడ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో సురేష్ గోపి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ ఎదురైన ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆయన ఈ ఆరోపణలు చేశారు. శబరిమల బంగారు సమస్య నుంచి దృష్టిని మరల్చేందుకు ఇద్దరు సినీ నటులను లక్ష్యంగా చేసుకున్నట్లు ఆయన వ్యాఖ్యానించారు. అయితే, ఆ నటుల పేర్లను ఆయన ప్రస్తావించలేదు. శబరిమల బంగారు కవచాలకు సంబంధించి జాతీయ దర్యాప్తు సంస్థ , ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ లు ముమ్మర దర్యాప్తు చేస్తున్నాయన్నారు. కేంద్రమంత్రిగా దీనిపై తాను ఇంతకుమించి వ్యాఖ్యానించలేనన్నారు. ఇలాంటి ఘటనలు సాధారణమేనన్నారు. ప్రభుత్వాన్ని దోషిగా నిలబెట్టే సంఘటనలు జరిగినప్పుడు.. ప్రముఖులే లక్ష్యంగా పోలీసులు చర్యలు తీసుకోవడం మామూలే అన్నారు. ఇలాంటివి మరిన్ని చూడాల్సి ఉంటుందని వ్యాఖ్యానించారు. కేంద్ర మంత్రి ఆ నటుల పేర్లు చెప్పనప్పటికీ.. భూటాన్ నుంచి లగ్జరీ కార్లను అక్రమంగా దిగుమతి చేసుకున్నారన్న కేసులో ఇటీవల పలువురి నటుల ఇళ్లల్లో కస్టమ్స్ అధికారులు దాడులు చేసిన సంగతి తెలిసిందే. మలయాళ సూపర్‌స్టార్ మమ్ముట్టి ఆఫీసుతో పాటు దుల్కర్ సల్మాన్, పృథ్వీరాజ్ సుకుమారన్, అమిత్ చకల్‌కల్ ఇళ్ల పైనా ఈ దాడులు జరిగాయి. దీంతో వీరిని ఉద్దేశించే సురేష్ గోపి తాజా వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది.

## డీజీపీ ఎదుట లొంగిపోయిన ముగ్గురు సీనియర్ మావోయిస్టు లీడరు

మొదటిపేజీ తరువాయి
తెలంగాణలో మావోయిస్టుల విషయంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ముగ్గురు తెలంగాణ రాష్ట్ర కమిటీ మెంబర్లు డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట లొంగిపోయారు. ఈ నేపథ్యంలో ఈరోజు సాయంత్రం నాలుగు గంటలకు మీడియా సమావేశంలో డీజీపీ.. మిగతా విషయాలను వెల్లడించారు. లొంగిపోయిన వారిలో ముగ్గురు సీనియర్ మావోయిస్టు లీడర్లు.. కూకటి వెంకటి అలియాస్ వికాస్, మొగిలిచర్ల రాజు అలియాస్ CNM చందు, గంగవ్వ అలియాస్ సోనీ ఉన్నారు. కుంకటి వెంకట్ కూటిగల్ మదూర్ గ్రామానికి చెందిన వారిగా తెలుస్తోంది.

## రాహుల్‌గాంధీ ప్రధాని కావడమే నాకు ముఖ్యం

మొదటిపేజీ తరువాయి
పార్టీ చర్యలతో మనస్తాపానికి గురైనట్లు అంజన్‌కుమార్ యాదవ్ తెలిపారు. కష్టకాలంలో పార్టీ వెంట ఉన్న తనను ఇప్పుడు పక్కనపెడతారా? అని ఆవేదన వ్యక్తం చేశారు. "పార్టీలో నేను చాలా సీనియర్. నేనెప్పుడూ ఓడిపోలేదు.. అందరూ కలిసి ఓడగొట్టారు. నాకు టికెట్ ఇస్తే గెలిచేవాడిని. కరోనాతో వెంటిలేటర్‌పై వైద్యం చేయించుకున్నా. కష్టకాలంలో పార్టీ కోసం పనిచేశాను. కాంగ్రెస్ పార్టీలో అనేక పదవులు చేపట్టాను. రెండు సార్లు హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడిగా పనిచేశాను. రాహుల్‌గాంధీ ప్రధాని కావడమే నా ముఖ్య ఉద్దేశం" అని అంజన్‌కుమార్ అన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ.

**మణుగూరు,జన సముద్రం న్యూస్, అక్టోబర్ 10.**
బీసీలకు 42% రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు లోని అంబేద్కర్ సెంటర్ నందు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించబడింది. బీసీ సంక్షేమ సంఘం కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ కొనసాగింది.నేతలు, కార్యకర్తలు, యువత, మహిళలు పాల్గొని బీసీల హక్కుల కోసం నినాదాలు చేస్తూ పట్టణం అంతా నినాదాలతో మారుమ్రోగించారు.ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ బుర్ర సోమేశ్వర్ మాట్లాడుతూ బీసీలు ఈ దేశ నిర్మాణానికి




వెన్నెముకలాంటి వర్గమని, కానీ వారికి సరితూగే రిజర్వేషన్ ఇవ్వకపోవడం తీవ్రమైన అన్యాయం అన్నారు.జనాభా ప్రాతిపదికన బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయడం ప్రభుత్వాల రాజ్యాంగబద్ధ బాధ్యత అన్నారు. తక్షణమే రిజర్వేషన్ అమలు చేయకపోతే బీసీ సమాజం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తుందని హెచ్చరించారు. బీసీ సంక్షేమ సంఘం ప్రధాన సలహాదారులు జీ. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బీసీలను కేవలం ఓటు బ్యాంక్‌గా చూడటాన్ని మానుకోవాలి అన్నారు.బీసీ సంక్షేమ సంఘం మణుగూరు మండల కోశాధికారి పొదిల వీరబాబు మాట్లాడుతూ మేము అడుగుతున్నది మన హక్కు అంటూ ఉత్సాహంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం మండల నాయకులు, మహిళా కార్యకర్తలు, విద్యార్థులు, యువత పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమానికి బీసీ రాష్ట్ర నాయకులు, జీవి, మణుగూరు మండల బీసీ నాయకులు , మండల నాయకులు, బాసెట్టి కవిత, మహిళా అధ్యక్షురాలు, జయమ్మ, రోహిణి, శిరీష, శాంతమ్మ, బుర్ర సదానందం, ముత్యం రమేష్, పెనుగొండ రవి, బొల్ల గోపి, మాధవి, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల పోటీలో సత్తా చాటిన రాధికా కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థి.

**పినపాక, జన సముద్రం న్యూస్, అక్టోబర్ 10.**
69వ జిల్లా స్థాయి పాఠశాల క్రీడలలో రాధిక కాసెప్ట్ స్కూల్ విద్యార్థి చరణ్ నాయక్ ప్రతిభ కనబరిచారు. అండర్ -17 విభాగంలో 3000 మీటర్ల నడక పోటీలలో జిల్లా తృతీయ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గంగిరెడ్డి మధుసూదన్ రెడ్డి జిల్లా స్థాయిలో తృతీయ స్థానం సాధించిన చరణ్ ను, పీఈటి మహేష్ లను అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ చదువుతోపాటు ఆటల పోటీలు ఎంతో ముఖ్యమని, ఆటలు శారీరక దృఢత్వాన్ని పెంపొందించుతాయన్నారు. క్రీడలలో రాణించిన వారికే ఎంతటి పోటీనైన తట్టుకునే శక్తి ఉంటుందని, వారే భవిష్యత్తులో రాణిస్తారన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్ భూతం నుంచి పక్కకు వచ్చి క్రీడలపై ఆసక్తి చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు చింతకుంట జయసింహ రెడ్డి, సంపత్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ సజీమన్ వర్మ, ఇన్చార్జి టీచర్లు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.



# పెన్షనర్స్ న్యాయపరమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలి.

**● జమ్మికుంటలో భారీ ధర్నా**

**జనసముద్రం న్యూస్ జమ్మికుంట అక్టోబర్ 10**
జమ్మికుంట రైల్వే స్టేషన్ ఆవరణలో ఏఐఆర్ఆర్ఎఫ్, ఎన్సిసిపిఏ, ఫోరమ్ ఆఫ్ నేషనల్ పెన్షనర్స్ అసోసియేషన్, ఎఫ్ ఓ సి పి ఏ పిలుపుమేరకు జమ్మికుంట బ్రాంచి ఆద్వర్యంలో బారీ ఎత్తున దర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జమ్మికుంట బ్రాంచ్ అధ్యక్షులు, జాతీయ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ దాసరి రాజేశ్వర్ మాట్లాడుతూ పెన్షనర్స్ యొక్క న్యాయమైన డిమాండ్లు అయినటువంటి పెన్షన్ వాలిడేషన్




బిల్లు 2025ను రద్దు చేయాలి,అందరికి పాత పెన్షన్ విదానాన్ని అమలు చేయాలి,8వ వేతన సంఘాన్ని ఏర్పాటు చేసి వెంటనే అమలు పరచాలి. కోవిడ్ సమయంలో నిలిపివేసిన 18 నెలల కరువు భత్యాన్ని వెంటనే చెల్లించాలి. లేని పక్షంలో రాబోవు కాలంలో వంతుల వారిగా ఉద్యమాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఆర్ పి డబ్ల్యు ఏ శాఖ కార్యదర్శి శీలం మల్లేశం మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్కు రైలు ప్రయాణంలో రాయితీలను పునరుద్దరించాలి. మరియు పెన్షనర్ల న్యామైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి.వెంకటస్వామి, వైస్ ప్రెసిడెంట్ యం.డి ఖాజామొయినొద్దీనన్, ట్రెజరర్ యం.డి ఖాదర్ ఖాన్, బి.సాంబయ్య, అసిస్టెంట్ సెక్రటరీ ఎస్.రాజయ్య, ఎస్ పోచయ్య, ఎన్సిసిపిఏ లో భాగస్వాములైన తాప్రా జమ్మికుంట శాఖ అధ్యక్షులు గరిగే చంద్రయ్య, శీలం సారభద్ర స్వామి నాతోపాటు 100 మంది పెన్షనర్స్, ఫ్యామిలీ పెన్షనర్స్ సభ్యులు పాల్గొన్నారు.

# ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగించాలి : సామాజిక కార్యకర్త,లాయర్ కర్నే రవి.

**మణుగూరు, జన సముద్రం న్యూస్, అక్టోబర్ 10.**
ఫుట్ పాత్ ఆక్రమణలు తొలగించాలని మున్సిపాలిటీ కమిషనర్ కు వినతి. ఇబ్బందులకు గురవుతున్న పాదాచారులు, వాహనదారులు. మణుగూరు సురక్ష బస్టాండ్ పరిధిలో ఆక్రమణదారులకు అడ్డు లేకుండా పోయింది. ఆక్రమించడానికి స్థలం లేదా అంటూ పాదాచారులు ప్రశ్నిస్తే అవమానకరమైన మాటలతో వాళ్లని హింసిస్తున్నారని సామాజిక కార్యకర్త కర్నే రవి శుక్రవారం ఆరోపించారు. ఈ విషయమై మణుగూరు మున్సిపాలిటీ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని సురక్ష బస్టాండ్ సెంటర్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ప్రధాన రహదారిని ఆక్రమించారని తెలిపారు. రహదారిని ఆక్రమించడమే కాకుండా షాపులు నిర్మించి, ఫుట్ పాత్ మీద, వీధి వ్యాపారులుకు రెంట్ కు ఇస్తూ 3000 నుండి 5000 రూపాయలు అక్రమంగా అద్దె సంపాదిస్తున్నారని అన్నారు. ఇదేమిటని ప్రశ్నించే పాదాచారులు, ద్విచక్ర వాహనదారులపై సైతం తిరగబడుతున్నారని, వారిపై అసభ్యకరంగా మాట్లాడుతున్నారని కర్నె రవి ఆరోపించారు. సురక్ష బస్టాండ్ దగ్గర ఉన్న ఫుట్ పాత్ పై ఆక్రమణలను ప్రధాన రహదారి పై ఇరువైపుల ఉన్న ఫుట్ పాత్ ఆక్రమణదారులు తొలగించాలన్నారు.




# రిజర్వేషన్లపై కాంగ్రెస్ నేతలు మోసపూరితమైన మాటలు ఆపాలి

**● బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర రెడ్డి**

**యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.10) జనసముద్రం న్యూస్**
బీబీనగర్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం మోసంపై మొదటి నుండి చెప్తున్నామన్నారు.జీవో ద్వారా రిజిస్ట్రేషన్ల పక్రియ సాధ్యం కాదని బిఆర్ఎస్ పార్టీ పదే పదే చెప్పామని గుర్తు చేశారు.రేవంత్ ఉత్త ప్రగల్భాలు తప్ప పని చేసేది లేదని అనేక



సందర్భాల్లో చెప్పడం జరిగిందని,9వ షెడ్యూల్ లో చేర్చితే తప్ప రిజర్వేషన్ల అమలు అనేది కాదు.హైకోర్టు కు,సుప్రీంకోర్టుకు బీసీ మంత్రులు వెళ్ళి సాధించింది ఏంది అని ప్రశ్నించారు.ఇప్పటికైనా రిజర్వేషన్లపై మోస పూరితమైన మాటలు కాంగ్రెస్ నేతలు ఆపాలని హెచ్చరించారు.చట్టబద్ధమైన బిసి రిజర్వేషన్ల అమలు కోసం బిఆర్ఎస్ చిత్తశుద్ధితో ఉందని,కేంద్రంతో బిసి రిజర్వేషన్ల అమలు పై పోరాటానికి కేసీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ సిద్ధమని తెలియజేశారు.మీ బడే బాయ్ ప్రధాని మోదీ కొట్లాటకు సిద్ధమా అని సవాల్ విసిరారు.బిసి మేధావులారా, సంఘ నాయకులరా ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొనండి అని పిలుపునిచ్చారు.ఎన్నికలు ఎప్పుడూ వచ్చిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు నాయకులు మల్లగారి శ్రీనివాస్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్,నాయకులు గుంటి మీది దయాకర్,గుంటిమీది అశోక్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కుతాడి సురేష్, బిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్, మోతె మనోహర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టు పురుగుల పెంపకం కేంద్రాన్ని సందర్శించిన విద్యార్థులు

**జనసముద్రం న్యూస్, హుజురాబాద్ అక్టోబర్ 10**
హుజురాబాద్ పట్టణంలోని శస్త్ర పబ్లిక్ స్కూల్ విద్యార్థులు మండలంలోని తుమ్మనపల్లి గ్రామంలో గల పట్టు పురుగుల పెంపకం కేంద్రాన్ని శుక్రవారం సందర్శించారు. మల్బరీ ఆకుల ఉత్పత్తి, పెంపకం పద్ధతులు, తదితర అంశాలను విద్యార్థులు





పరిశీలించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ వేణు మాధవ్ మాట్లాడుతూ పట్టు పురుగుల పెంపకం కేంద్రాలు సాధారణంగా పరిశుభ్రత, రోగ నిరోధక చర్యలు, పరిశోధనపై దృష్టి పెడతాయన్నారు. ఇవి విద్యార్థులకు ఆధునిక పద్ధతులను నేర్పిస్తుందన్నారు. పెంపకంలో ఎదురయ్యే సవాళ్లు, వాటి పరిష్కార మార్గాల గురించి విద్యార్థులు తెలుసుకోవడం జరుగుతుందన్నారు. పట్టు పురుగుల నుండి పట్టు ఎలా ఉత్పత్తి అవుతుందో, అలాగే పట్టు పురుగుల పెంపకం, వాటి జీవిత చక్రం వాటి దశల గురించి విద్యార్థులకు వివరించారు. ఇలాంటి కార్యక్రమాల వలన విద్యారులకు శాస్త్రీయ జ్ఞానం పెరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ముంజాల సంగీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# గంగారం మండల కేంద్రంలో కొమురం భీం 85వ వర్ధంతి

**● భారీగా హాజరైన ఆదివాసి హక్కుల పోరాట సమితి. తుడుం దెబ్బ ఉద్యోగుల సంఘం నాయకులు**

**జన సముద్రం న్యూస్ రిపోర్ట్ గంగారం అక్టోబర్ 10**
కొమురం భీం 85వ వర్ధంతిని గంగారం మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన వివిధ సంఘాల నాయకులు కొమురం భీంకు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుర్కా యాదగిరి మాట్లాడుతూ కొమరం భీమ్ ఆదిలాబాద్ జిల్లా ప్రస్తుత ఆసిఫాబాద్ జిల్లాలో కరిమేరి మండలం సంఖ్య పల్లి గ్రామంలో 1900 సంవత్సరంలో జన్మించారు చిన్నతనం నుండి ధైర్య సాహసాలు ప్రదర్శించేవాడని పటేల్ పట్వారిలు వ్యాపారాలు జంగ్లా తోలు గుండులపై చేస్తున్న దౌర్జన్యాన్ని మోసాలను చూసి మండిపడేవారని ఎక్కడికి పోయి అడవిని తోడుగా చేసుకున్న ఆ భూములు మావని కొంతమంది సెట్లు జంగాలు అడ్డు తిరిగేవారని వీటన్నింటి చూసినా



కొమురం భీం వీటిని ఎదిరించాలంటే మన అందరం ఐక్యం కావాలని 12 గ్రామాలను సంఘటితం చేసి సాంప్రదాయ ఆయుధాలను చేతపట్టి తిరగబడితేనే మనం జీవించగలమని నైజాం రాజ్యాన్ని వ్యతిరేకించి 12 గ్రామాలను రాజ్యాధికారం కావాలని అటవీపై పూర్తి హక్కు ఆదివాసీలకే ఉండాలని జల్ జంగిల్ జమీన్ మాదేనని మా ఊళ్లో మా రాజ్యమే ఉండాలని తుపాకీ చేతపట్టి 1935 నుండి 1940 సంవత్సరంలో ఆశ్వయుజ శుద్ధ పౌర్ణమి రోజున జోడిన్ ఘాట్ కొండల్లో నిజాం పోలీసులకు భీమ్ దళాలకు మధ్య జరిగిన హోరాహోరీ పోరాటంలో కొమురం భీం వీరమరణం చెందాడని వీరితోపాటు మిగిలిన ఆదివాసి వీరులను కాల్చివేసింది నిజాం ప్రభుత్వం తుడుమూతలతో దద్దరిల్లిన జోడెన్ ఘాట్ కొండలు మౌనంగా కన్నీళ్లు కార్చాయి ఒక ఆదివాసి విప్లవ జ్వాల ఆగిపోయింది కొమురం భీం ఆశయ సాధనకై పోరాడుదామని అడవి బిడ్డలు ప్రతిజ్ఞ చేశారు కొమరం భీమ్ స్ఫూర్తిని అందరం ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని మన హక్కులు చట్టాల అమలు కోసం పోరాడాలని హితోపలికారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు సువర్ణపాక వెంకటరత్నం ఉద్యోగ సంఘం నాయకులు ముడిగా రామచంద్ర సొంత శ్రీనివాస్ యాప అశోక్. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మెంతిని సురేష్ పిసా మొగలైజర్ వర్షక వీరస్వామి ఆశ్రమ పాఠశాల విద్యార్థినిలు ఉపాధ్యాయులు గంగారం గ్రాడ్యుయేట్ కమిటీ అధ్యక్షులు జజ్జరి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముడిగ విజయ్ కుమార్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# దశదినకర్మ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే పైళ్ల

**యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.10) జనసముద్రం న్యూస్**
బీబీనగర్ మండల పరిధిలోని చిన్నరావులపల్లి గ్రామంలో పిజెఆర్ ఫంక్షన్ హాల్లో బ్రాహ్మణపల్లి గ్రామం చెందిన భువనగిరి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొలను దేవేందర్ రెడ్డి తల్లి కొలను అనసూయ దశదినకర్మ కార్యక్రమానికి భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు,ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాసులు,రాష్ట్ర నాయకులు గాదె నరేందర్ రెడ్డి,చింతల సుదర్శన్ రెడ్డి,మంచాల రవి కుమార్,అబ్బగాని వెంకట్ గౌడ్,గోరుకంటి బాలచందర్,ఒగ్గు పాండు,పంజాల సతీష్ గౌడ్,పిట్టల అశోక్, జక్కినగేష్, తలబోయిన జంగయ్య యాదవ్, సురకంటి సుధాకర్ రెడ్డి,సోమారం శంకర్,గుంటుపల్లి లక్ష్మీనారాయణ, అమృతం శివ, బద్ధం శేఖర్ రెడ్డి, కొలను నర్సిరెడ్డి, కొలను కృష్ణారెడ్డి, బానోత్ నరేంద్ర నాయక్, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్,కొంతం భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# దక్షిణ అయోధ్యకు నూతనశోభ భద్రాద్రి రామాలయం అభివృద్ధి పనులకు వేగం పెంచాలి

- **ఆలయ విస్తరణ ప్రాకార నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి మంత్రి తుమ్మల**

జనసముద్రం న్యూస్ అక్టోబర్:10
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

టిటిడి ఆధ్వర్యంలో ఖమ్మంలో వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం పనులను స్థల పరిశీలన త్వరలో పనులు ప్రారంభం దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్‌తో మంత్రి తుమ్మల సమీక్ష చేశారు దక్షిణ అయోధ్య భద్రాద్రి సీతారామచంద్రస్వామి ఆలయానికి నూతన శోభ సంతరించుకొనుందని ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించిన భద్రాద్రి ఆలయ అభివృద్ధి పనులపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని పనులు శరవేగంగా చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు శుక్రవారం సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్‌తో పాటు ఆలయ అభివృద్ధి అధికారులతో సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన అధికారులకు దిశ నిర్దేశం చేశారు ఆయన మాటల్లో ఇలా మాడ వీధుల విస్తరణకు దిశానిర్దేశం ఆలయ విస్తరణ కోసం భూసేకరణ పూర్తయింది ఇప్పుడు ఆలయం చుట్టూ ఉన్న మాడ వీధుల విస్తరణ పనులు ప్రాకార గోడల నిర్మాణాలు తక్షణమే ప్రారంభించాలని మంత్రి తుమ్మల పేర్కొన్నారు ఆగమశాస్త్ర ప్రమాణాలకు



అనుగుణంగా ఆర్కిటెక్ట్ రూపొందించిన డిజైన్లను ఫైనల్ చేసి ఆలయ రూపకల్పనను వేగవంతం చేయాలని సూచించారు ఆగమశాస్త్రానికి అనుగుణంగా రూపకల్పన ఆలయ నిర్మాణంలో ప్రతి అంశం ఆగమశాస్త్రం ప్రకారం ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి తుమ్మల అధికారులను ఆదేశించారు భద్రాద్రి ఆలయాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం దీనిలో ఏ దశలోనూ నిర్లక్ష్యం ఉండరాదు అని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు భక్తుల సౌకర్యాలకు ప్రాధాన్యం భక్తులకు వసతి రవాణా పార్కింగ్ నీటి సదుపాయాలు వంటి మౌలిక వసతులు కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి తుమ్మల సూచించారు భద్రాద్రి రామాలయం పునరుద్ధరణ పూర్తయిన తర్వాత దేశవ్యాప్తంగా భక్తులను ఆకర్షించేలా ఉండాలని అన్నారు అభివృద్ధి పనులపై నిరంతర పర్యవేక్షణ ఆలయ అభివృద్ధి పనులు సమయ పాలన ప్రకారం సాగుతున్నాయో లేదో నిరంతరంగా పర్యవేక్షించాలని మంత్రి తుమ్మల ఆదేశించారు ప్రతి దశ పనుల పురోగతిపై అధికారులు సమయానుకూల నివేదికలు సమర్పించాలని సూచించారు భద్రాద్రి రామాలయం పునరుద్ధరణ పనులు పూర్తయిన వెంటనే అక్కడ విశాలమైన యజ్ఞశాల రామకోట మాడ వీధులు ఆధునిక కట్టడాలతో కొత్త చరిత్ర సృష్టించనున్నట్లు ఆయన తెలిపారు రాష్ట్రంలో ఆధ్యాత్మిక పునరుజ్జీవనం లక్ష్యం రాష్ట్రంలోని ప్రాముఖ్యమైన దేవాలయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి తెలిపారు భక్తుల విశ్వాసాన్ని కాపాడేలా దేవాదాయ శాఖ పనులు పారదర్శకంగా కొనసాగుతున్నాయని భద్రాద్రి రామాలయం అభివృద్ధి ద్వారా తెలంగాణలో ఆధ్యాత్మిక పునరుజ్జీవనానికి నాంది పలుకుతుందని అన్నారు ప్రభుత్వం భక్తుల నమ్మకాన్ని కాపాడే విధంగా దేవాదాయ శాఖను పారదర్శకంగా నడిపిస్తోంది ఆలయాల సంస్కృతి సంప్రదాయాలు ఆచారాలను కాపాడుతూ అభివృద్ధిని సమతుల్యంగా కొనసాగిస్తాం అని మంత్రి స్పష్టం చేశారు ఖమ్మంలో టిటిడి ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణం తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలో వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది మూడు అనువైన ప్రాంతాలను జిల్లా కలెక్టర్ టిటిడి అధికారులకు ప్రతిపాదించినట్లు తెలిపారు సోమవారం టిటిడి అధికారులు ఖమ్మం నగరానికి వచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపి ఆలయ స్థలాన్ని ఖరారు చేస్తారని మంత్రి తుమ్మల వెల్లడించారు ఈ కొత్త ఆలయం నిర్మాణం పూర్తయితే ఖమ్మం జిల్లాలో భక్తి పర్యాటక రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతాయని ఆయన అభిప్రాయపడ్డారు తిరుమల తత్వం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో భక్తులకు మరింత దగ్గరగా ఆధ్యాత్మిక వాతావరణం ఏర్పడుతుందని తుమ్మల అన్నారు

# ఉచిత నేత్ర శిబిరం సద్వినియోగం చేసుకోండి -నేత్ర వైద్యులు సంజీవరావు.

కరకగూడెం, జన సముద్రం న్యూస్, అక్టోబర్ 10.



ఉచిత నేత్ర చికిత్స శిబిరం కరకగూడెం మండలం, కొత్తగూడెం గ్రామం జిపిఎస్ పాఠశాల నందు ఆదివారం రోజున నిర్వహిస్తున్నామని నేత్ర వైద్యుడు సంజీవరావు తెలియజేశారు. శుక్రవారం ఆయన కరకగూడెం లో మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మారుతి నర్సింగ్ కాలేజ్, వికాస తరంగిణి, లైన్స్ క్లబ్ భద్రాచలం, పుష్పగిరి హాస్పిటల్ సికింద్రాబాద్ ఆధ్వర్యంలో ఈ నేత్ర శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్యశ్రీ ద్వారా అవసరమైన వారికి ఆపరేషన్లు చేపిస్తామని, ఈ అవకాశాన్ని కరకగూడెం మండల ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# జిల్లా కలెక్టర్ జిల్లా డిసిపి లకు వినతి పత్రం అందజేత

- **లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు**

యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.10)
జనసముద్రం న్యూస్



యాదాద్రి భువనగిరి జిల్లాలోని వివిధ సమస్యల పైన,మాదకద్రవ్యాల పైన,మరియు తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు మైపతి అరుణ్ కుమార్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లంబాడి



హక్కుల పోరాట సమితి యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో గత కొంతకాలంగా లంబాడి,కోయ,గుండు ల మధ్య జరుగుతున్న వివాదంలో భాగంగా తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుల మైపతి అరుణ్ యావత్ లంబాడ జాతిని కించపరిచి లంబాడీల యొక్క ఆత్మ గౌరవం మీద,మరియు లంబాడీల అస్తిత్వం మీద అనుచిత వాక్యాలతో దుర్భాసలాడిన అరుణ్ పై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,అన్నదమ్ముల కలిసి ఉన్న ఆదివాసి లంబాడీల మధ్య చిచ్చు పెట్టిన వారి వెనుక ఉండి నడిపిస్తున్న నాయకులను,రాజకీయ పార్టీలను త్వరలోనే పసిగట్టి రాజకీయ సమాధి చేస్తాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య సంతోష్ నాయక్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మెగావత్ శేఖర్ నాయక్,గిరిజన విద్యార్థి సంఘం జిల్లా నాయకులు అరుణ్ నాయక్,జిల్లా నాయకులు రమేష్ నాయక్ పాల్గొన్నారు.

# డంకా పలాస్ కొంప కలాస్ అనేవాళ్లు గతం లో, పేకాట నిర్వహించేవాళ్ల స్వార్థం కోసం అనేక కుటుంబాలు బలైపోవాల్సిందేనా?

- **అధికారులు ప్రత్యేక దృష్టి పెడితే గాని పేకాటను కట్టడి చేయలేము.**

జన సముద్రం న్యూస్ అక్టోబర్ 10
బ్యూరో చీఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

డంకా పలాస్ (పేకాట) అనగానే మనకు గుర్తుకు వచ్చేది కొంపలు కూల్చేజూదమే పేకాట. పేకాటను సరదా కోసం కొందరు ఆడితే , వ్యసనం పేరుతోడబ్బు సంపాదనే ధ్యేయంగా మరికొందరు పేకాటను వృత్తిగా మార్చుకొని ఆడుతున్నారు. ఆంధ్ర , తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన ఎటపాక మండలం ఇందుకు అడ్డాగా మారిందని బాహాటంగా చర్చ నడుస్తోంది. మండలంలోని బొజ్జిగుప్ప , తునికిచెరువు అటవీప్రాంతం , చోడవరం , రాయనిపేట , గుండాల మధ్య నది పరివాహక



ప్రాంతాల్లో తెలంగాణ ప్రాంతానికి చెందిన కొందరు ఆంధ్ర ప్రాంతానికి చెందిన వారిని కలుపుకొని పేకాట యధేచ్చగా నడిపిస్తున్నారనే వార్తలు మండలంలో బలంగానే వినబడుతున్నాయి. ఉమ్మడి రాష్ట్రాల సరిహద్దుకు దగ్గరగా ఉన్న ఎటపాక మండలంలోని చోడవరం పరిసర ప్రాంతాలను కేంద్ర బిందువుగా చేసుకొని ఆడుతున్న పేకాటలో భద్రాచలం,ఖమ్మం , పాల్వంచ , కొత్తగూడెం , మణుగూరు , జూలూరుపాడు తదితర ప్రాంతాలకు చెందిన జూదరుల వలన లక్షల్లో చేతులు మారుతున్నాయి. ప్రజలు ఈ పేకాటను అలవాటుగా మార్చుకొని తీవ్రంగా నష్టపోతున్నారన్న వాదనలు బలంగా వినిపిస్తున్నాయనడంలో ఎటువంటి సందేహం లేదు. ఆంధ్ర ప్రాంతంలో పేకాట స్థావరాలు ఏర్పాటు చేసి కొందరు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న తీరుపై పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ జూదాట వలన చాలా కుటుంబాలు వీధిన పడి నష్టపోతున్నరని మహిళలు ఆవేదన చెందుతున్నారు. ఇలా కొనసాగితే చాలా కుటుంబాలు రోడ్ల పాలయ్యేట్టుగా ఉన్నాయన్న ఆలోచనలు చాలా మందిలో రగిలిస్తున్నాయి. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం పట్ల తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇకనైనా అధికారులు స్పందించి పేకాట స్థావరాలపై నిఘా పెడితే కచ్చితంగా కట్టడి చేసే అవకాశం ఉందని పలువురు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# మహా శక్తి దేవాలయంలో వైభవం గా సంకష్ట చతుర్దశి వేడుకలు

- **వేడుకల్లో పాల్గొన్న కేంద్ర మంత్రి బండి సంజయ్.**

జనసముద్రం న్యూస్ కరీంనగర్ అక్టోబర్ 10



కరీంనగర్ పట్టణం లోని మహిమాన్విత భవ్య, దివ్య క్షేత్రం మహాశక్తి దేవాలయంలో శుక్రవారం రోజున సంకష్టి చతుర్దశి వేడుకలు వైభవంగా నిర్వహించారు. సంకష్ట సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజ , గణపతి హెూమ కార్యక్రమాలను ఘనంగా చేపట్టారు. ఆయా ప్రత్యేక పూజ, గణపతి హెూమ కార్యక్రమాల్లో కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ లతోపాటు అశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# గోషామహాల్ ఎమ్మెల్యే రాజసింగ్ పై కఠినచర్యలు తీసుకోవాలి

జన సముద్రం న్యూస్ అక్టోబర్. 10.
నల్గొండ జిల్లా. దేవరకొండ

మహ్మద్ ప్రవక్త పై వివాదాస్పద వ్యాఖ్యలు చేసి ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది ముస్లింల మనోభావాలు గాయపరచిన గోషామహాల్ బీజేపీ ఎమ్మెల్యే రాజసింగ్ పై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం జమియత్ - ఏ - ఉలేమా, ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలో స్థానిక.సిఐ పి.వెంకట్ రెడ్డి కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మత పెద్ద.ముఫ్తి జావిద్ హుస్సేన్.మాట్లాడుతూ భారత దేశం శాంతికి చిహ్నం లాంటిదని, మత సామరస్యానికి నిలయం అని పేర్కొన్నారు.



రాజకీయ లబ్ధి కోసం మత చిచ్చు పెట్టి, తాత్కాలిక ప్రయోజనాలు పొందొచ్చు తప్ప అవి శాశ్వతంగా ఉండవన్నారు. మహ్మద్ ప్రవక్త పై అనుచిత వ్యాఖ్యలు మమ్ములను బాదించాయని, ఈ వ్యాఖ్యలు బేషరతుగా ఉపసంహరించుకోవాలని, అదేవిధంగా ఇలాంటి వ్యాఖ్యలు చేసిన వారిపై హిందూ ముస్లిం ల మధ్య విభేదాలు సృష్టించే వారిపై కఠినాతి కఠినమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అందులో భాగంగానే దేవరకొండ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఈద్గా కమిటీ అధ్యక్షులు సయ్యద్ అజీమొద్దీన్, ఇస్లాయే ముఆశరా కమిటీ అధ్యక్షులు ఖాజమైనుద్దీన్, మహ్మద్ ఇలియాస్ పటేల్, యండి అలీముద్దీన్, యండి కమాల్, యండి అతీఖ్,యండి జాఫర్ ఖాన్, మహ్మద్ సైఫ్, ఇలియాస్ బాబా, షోయబ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా సానిక్ష ఫౌండేషన్ సేవలు

జనసముద్రం న్యూస్, చిన్న శంకరంపేట మండలం, అక్టోబర్10,మెదక్ జిల్లా:



చిన్న శంకరంపేట మండలం చందపూర్ గ్రామానికి చెందిన సాయి ప్రసాద్ కి సానీక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో వెంకటమురళి మరియు రోటరీ క్లబ్ కాచిగూడ వారి సహకారం తొ వీల్ చెర్ అందించారు. అలానే వారికి కావాల్సిన సహకారాలు అందివ్వడానికి మా వంతు కృషి చేస్తాము అని డా డి శివ తెలియజేశారు.ఈ కార్యక్రమం లొ సానీక్ష ఫౌండేషన్ అధ్యక్షులు శివ,గాంధీ హాస్పిటల్ వైద్య విద్యార్థులు సానీక్ష ఫౌండేషన్ సభ్యులు రాందాస్, కృష్ణ,సాక్షి రిపోటర్ చంద్రం, మీటివి నరేందర్, శ్రీకాంత్,రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దశదినకర్మలో పాల్గొని నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా
(అక్టోబర్.10) జనసముద్రం న్యూస్

బీబీనగర్ మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి వాస్తవ్యులు మాజీ ఎంపీటీసీ కొలను సత్యమణి శ్రీనివాసరెడ్డి మరియు దేవేందర్ రెడ్డి ల తల్లి స్వర్గీయ కొలను అనసూయ దశదినకర్మలో వారి చిత్రపటానికి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు సురకంటి



సత్తిరెడ్డి.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ చైర్మన్ వాకిటి సంజీవరెడ్డి,వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,మాజీ ఎంపీటీసీ సభ్యులు గూడూరు మైపాల్ రెడ్డి,మాజీ బండారి ఆగమయ్య గౌడ్,మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్,కాంగ్రెస్ మండల నాయకులు పంజాల శ్రీనివాస్ గౌడ్,లోకదాసు ఉప్పలయ్య, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు బద్దం వాసుదేవ రెడ్డి,మండల నాయకులు అరిగే శ్రీధర్,దేశం విజయ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజలు నిర్వహించిన బొక్క జైపాల్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్ 10)
జనసముద్రం న్యూస్



బీబీనగర్ మండల పరిధిలోని రుద్రవెల్లి గ్రామంలో పోచమ్మ ఈదమ్మ తల్లి 16 వ పండుగకు హాజరైన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి.బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మలగారి శ్రీనివాస్ తో కలిసి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి,అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముక్కొండ కృష్ణారెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి,మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మంచాల రవికుమార్,జిలకపల్లి అశోక్ రెడ్డి,పాండాల రమేష్ గౌడ్, కాటం జంగయ్య యాదవ్,జక్కి నగేష్,భానోత్ నరేందర్ నాయక్,తలబోయిన జంగయ్య యాదవ్,కొంతం భాస్కర్ గౌడ్,దొంతిరెడ్డి శ్రీనివాసరెడ్డి,పచ్చిమట్ల వంశి గౌడ్,జక్కి నరసింహ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సీఐ రమేష్ పుట్టినరోజు సందర్భంగా ఘనంగా సన్మానం....

**● జిల్లా గ్రంధాలయలో శాంతి భద్రతల సమస్య పరిష్కారంపై సిఐ సమావేశం**

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**
భువనగిరి పట్టణ సిఐ రమేష్ గారి పుట్టినరోజు సందర్భంగా జిల్లా గ్రంధాలయ సంస్థలో చైర్మన్ ఎండి అవేస్ చిస్తి గారి ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించి జిల్లా గ్రంధాలయ సంస్థకు సంబంధించిన శాంతి భద్రతల సమస్యను గ్రంధాల సంస్థ పరిసర ప్రాంతాల్లో ఆవరణలో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా అనుమతులు లేని అద్దాలు జరగకుండా గట్టి చర్యలు తీసుకోవడం కోసం సిఐ గారితో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎండి అవేస్ చిస్తి మాట్లాడుతూ పట్టణ సీఐ రమేష్ గారి ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు



తీసుకోవడం అభినందనీయమని, పోలీస్ స్టేషన్ ఆవరణ పరిసర ప్రాంతాలను పునరుద్ధరించడం నూతనంగా తయారు చేయడం పట్టణ ప్రజల ఫిర్యాదులు సమస్యలపై వెంటనే స్పందించడం అభినందనీయమని వారి పుట్టినరోజు సందర్భంగా భువనగిరి పట్టణ ప్రజల పక్షాన శుభాకాంక్షలు తెలియజేస్తూ వారు మునుముందు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మంగ ప్రవీణ్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ



విభాగం అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్, డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎండి మజహర్, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు, సీనియర్ నాయకులు చల్లగురుగుల రఘుబాబు, గుర్రాల శ్రీనివాస్, ఎండి లయక్ అహ్మద్, ఎండి సలావుద్దీన్, తాడూరి నరసింహ, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నాగారం శంకర్, పచ్చల కట్ట సోమేశ్వరాలయం చైర్మన్ కొల్లూరి రాజు, హీరేకార్ రమేష్, కేకేఆర్ యువసేన అధ్యక్షులు వస్తుపుల సాయి, వడిచర్ల శరత్ యాదవ్, జాలిగం శివ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం బీసీ రిజర్వేషన్ అడ్డుకున్న శక్తులను దిష్టిబొమ్మ దగ్ధం నిరసన...

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రిన్స్ కార్నర్ చౌరస్తా వద్ద, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపుమేరకు,జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బీసీల రిజర్వేషన్ను అడ్డుకున్న, రిజర్వేషన్ వ్యతిరేక శక్తుల, దిష్టిబొమ్మను దహనం చేసే “నిరసన” కార్యక్రమాన్ని చేపట్టడంతో,అక్కడికి పోలీసులు వచ్చి నిరసన కార్యక్రమాన్ని అడిసెంబర్ వారు అడ్డుకోవడం జరిగింది. కొద్దిసేపు తోపులాట మధ్య ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. బీసీ నాయకులకు పోలీసులకు మధ్యన కొంత వాగ్నివాదం కూడా ఏర్పడింది. అనంతరం, బీసీ



సంక్షేమ సంఘం అధ్యక్షులు కొత్త నరసింహస్వామి, మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లను అన్ని రాజకీయ పార్టీల మద్దతుతో శాసనసభలో చట్టం చేసి, స్థానిక సంస్థల ఎన్నికలు 42% తో , ప్రభుత్వం ఎన్నికలను నిర్వహించ వలసి ఉండగా, కొందరు రిజర్వేషన్ వ్యతిరేక శక్తులు .. బీసీల 42 శాతం రిజర్వేషన్లను అడ్డుకొనే, దురుద్దేశంతో హైకోర్టుకు, సుప్రీంకోర్టుకు వెళ్లడం, బీసీల 42 శాతం రిజర్వేషన్లను ఆపివేసి. స్థానిక ఎన్నికలను నిలిపి వేయడం తో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు సాబన్ కార్ వెంకటేష్ , గాజుల క్రాంతి కుమార్, తురకపల్లి మండల అధ్యక్షుడు ఎరుకల వెంకటేష్ గౌడ్, వడిచర్ల కృష్ణ యాదవ్, నాయకుడు పిట్టల బాలరాజ్ ముదిరాజ్, సిరికొండ శివకుమార్ రజక, రత్న రాజు వంజరి, రామకృష్ణ యాదవ్,తదితర బీసీ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# దాడికి నిరసనగా గంభీరావుపేట మండలం బంధు పిలుపు

**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10 గంభీరావుపేట**
సుప్రీంకోర్టు న్యాయమూర్తి సిజెఐ బిఆర్ గవాయి పై జరిగిన దాడికి నిరసన గంభీరావుపేట బందుకు పిలుపు ఈరోజు గంభీరావుపేట మండల కేంద్రంలో జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం పాటీ రాజం విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టారు కార్యక్రమాన్ని ఉద్దేశించి దోసల చంద్రం మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ పై దాడికి ప్రయత్నించిన లాయర్ను వెంటనే బార్ కౌన్సిల్



నుంచి అతని మెంబర్షిప్ ను రద్దు చేసి, వెంటనే అతనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి. అతనిపై చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకోవాలి. సుప్రీంకోర్టు సిజెఐ మీద దాడి ప్రజాస్వామ్యం పై మరియు భారత రాజ్యాంగం పై దాడిగా భావించాలి. ఇలాంటి మతోన్మాదులపై దేశద్రోహం చట్టం కింద కేసు నమోదు చేసి బహిరంగంగా రాకేష్ కిషోర్ ను ఉరితీయాలని కేంద్ర ప్రభుత్వాన్ని జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లక్కం బాబు జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు టేకుమల్ల బాలయ్య తోడేటి సుదర్శన్ టేకుమల్ల రాజు దోసల శంకర్ జీడి వెంకటేష్ ఏడ బోయిన శ్యాంసుందర్ టేకుమల్ల చక్రధర్ గాదం సంకీర్తన్ దుబాసి సతీష్ టేకుమల్ల చరణ్ బండ భాను బండ నిహాల్ గాదం హర్షవర్ధన్ దోసల ఉదయ్ బరిగేల సాత్విక్ దార బాల్ నర్స్ తదితరులు పాల్గొన్నారు

# జీవిత బీమా చెక్కును అందించిన ఎస్బిఐ లైఫ్

**జనసముద్రం న్యూస్ మహబూబాద్ అక్టోబర్ 10**
మహబూబా జిల్లా నరసింహుల పేట గ్రామానికి చెందిన గుండ్ల మహేష్ సంవత్సరం క్రితం ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ లో స్మార్ట్ ప్లాటినా ప్లస్ పాలసీ తీసుకున్నాడు మహేష్ ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ లో మరణించడం జరిగింది ఈరోజు మహేష్ భార్య గుండ్ల మమత కు ఐదు లక్షల 50 వేలు జీవిత బీమా చెక్కును ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ సీనియర్ ఏజెన్సీ మేనేజర్ మందాడి ఉపేందర్ రెడ్డి



చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా మేనేజర్ మందాడి ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎస్బిఐ లైఫ్ లో జీవిత బీమా పాలసీలు చిల్డ్రన్ పాలసీలు ఇన్వెస్ట్మెంట్ పాలసీలు సేవింగ్స్ పాలసీలు ఇంకా చాలా రకాల పాలసీలు అందుబాటులో ఉన్నాయని ప్రతి ఒక్కరూ జీవిత బీమా తప్పనిసరిగా చేసుకోవాలని అనుకోకుండా ఇలాంటివి జరిగినప్పుడు మనపై ఆధారపడిన భార్య పిల్లలు ఆర్థికంగా నిలదొక్కుకొని కుటుంబ యజమాని లేని లోటును జీవిత బీమా తీరుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్లు మెంతిని సురేష్ గంగారం. గండి అశోక్ ఉదారి యాకయ్య బొల్లం అశోక్ కుమార్ పాల్గొనడం జరిగింది.

# బిసి రిజర్వేషన్లపై కాంగ్రెస్ మోసం తేటతెల్లమైంది

**● బిజెపి మండల అధ్యక్షులు మొగిలి మహేష్**

**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**
భారతీయ జనతా పార్టీ బిసి మోర్చా మండల అధ్యక్షులు పెద్ది వీరేశం అధ్యక్షతన పాత్రికేయుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు మొగిలి మహేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల విషయంలో



శాస్త్రీయ పద్ధతిలో కాకుండా ఇష్టం వచ్చినట్టుగా వివరించడం వల్లే హైకోర్టు స్టే ఇచ్చిందని ఈ తీర్పునకు కాంగ్రెస్ సర్కారే పూర్తి బాధ్యత వహించాలన్నారు కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే 42 శాతం రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేనియెడల రానున్న ఎన్నికలలో బిసి సమాజం కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెబుతుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మాజీ ఎంపిటిసి తోట కోటేష్, మాజీ ఉపసర్పంచ్ బైరవని కిట్టు గౌడ్, తాటికొండ కుమార్ ఏముండ్ల రవి, ఎడ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు

# దుర్గా మల్లేశ్వర దేవస్థానం పాలక మండలి సభ్యురాలిగా మన్నే కళావతి నియామకం

**● శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నేత దేవినేని ఉమా**



**జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర 10 అక్టోబర్ 2025,**
విజయవాడ రూరల్ (గొల్లపూడి): శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం పాలక మండలి సభ్యురాలిగా (డైరెక్టర్‌గా) నియమితులైన శ్రీమతి మన్నే కళావతి గారికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు గారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం నాడు విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి కార్యాలయంలో దేవినేని ఉమా గారు, మన్నే కళావతి గారిని అభినందించారు. కళావతి గారిని దుశ్శాలువులతో సత్కరించి, దేవస్థానం సేవలలో ఆమె మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నందిగామ మండల పార్టీ అధ్యక్షులు వీరంకి వీరాస్వామిన్, ప్రధాన కార్యదర్శి తోట నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

# డీసీసీ నియామకం కోసం టీపీసీసీ అబ్జర్వర్ల నియామకం

**● ఖైరతాబాద్ అబ్జర్వర్ గా టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు**



**జనసముద్రం న్యూస్ అక్టోబర్:10**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ పీసీసీ అబ్జర్వర్ల నియమకాన్ని ప్రకటిచించారు ఈ మేరకు తెలంగాణ ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ గురువారం వెల్లడించారు 33 జిల్లాలతో పాటుగా మున్సిపల్ కార్పొరేషన్ లకు 22 మంది ఏఐసీసీ అబ్జర్వర్లతో పాటుగా 84 మంది పీసీసీ అబ్జర్వర్లను ప్రకటించింది ఇందులో ఎంపీ లు ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలతో పాటుగా సీనియర్లను నియమించింది ఈ పరిశీలకు నియమకంలో మహిళ నేతలకు సైతం అవకాశం కల్పించారు ఖైరతాబాద్ జిల్లా ఏఐసీసీ అబ్జర్వర్ గా శక్తిసిన్హా గోహిల్ టీపీసీసీ అబ్జర్వర్లుగా ఎంపీ మల్లు రవి ఎమ్మెల్యే మామిడాల యశశ్విని రెడ్డి టీపీసీసీ ఉపాధ్యక్షులు సంగమేశ్వరావ్ టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు లను ప్రకటించారు ఏఐసీసీ ఆదేశాలను అనుసరించి అబ్జర్వర్లు డీసీసీ ఆశావాహుల రెజ్యూమ్ పరిశీలించి పూర్తిస్థాయిలో వివరాలు సేకరించి అధిష్టానానికి అందజేయనున్నారు

# క్షత గాత్రులకు సత్వర సేవలు అందించాలి

**● 108 అంబులెన్స్ ను తనిఖీ చేసిన ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్**



**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**
క్షత గాత్రులకు సత్వర వైద్య సేవలు అందించేలా 108 సిబ్బంది అంకిత భావంతో పనిచేయాలనీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్ అన్నారు. శుక్రవారం చొప్పదండి మండల కేంద్రం లోని 108 అంబులెన్స్ ను పరిశీలించారు. సిబ్బంది అందిస్తున్న సేవలు, ఔషధాలు రికార్డులు, వైద్య పరికరాల పనితీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యవసర సమయంలో క్షత గాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో 108 సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ నల్లాల కుమార్, పైలెట్ దీకొండ సుధాకర్ తదితరులు ఉన్నారు.

# అస్వస్థతకు గురై వ్యక్తి మృతి



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (అక్టోబర్.10) జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:**
–అస్వస్థతకు గురై వ్యక్తి మృతి చెందిన ఘటన ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.ఘట్కేసర్ ఎస్సై శేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.శిపతి కనకయ్య తండ్రి పేరు కొండయ్య,వయస్సు 45 సంవత్సరాలు,మేస్త్రి పని చేస్తుంటాడు.శ్రీనివాస నగర్ కాలనీ నివాసము ఉంటాడు.ఉదయం 9 గంటలకు అకృతి లేఅవుట్, ఘన్‌పూర్, ఘట్కేసర్‌కు తోటి కార్మికులతో కలిసి సత్యనారాయణ దగ్గర కన్స్ట్రక్షన్ పని చేయడానికి వెళ్లారు. 11గంటలకు, కనకయ్య అకస్మాత్తుగా అనారోగ్యానికి గురై,పక్కన కూర్చుని,అపస్మారక స్థితిలో,అస్వస్థతకు గురి కావడంతో తోటి కార్మికులు 108కి సమాచారం అందించారు.108 అంబులెన్స్ వచ్చి చూసేసరికి కనకయ్య అప్పటికే మృతి చెందాడు.ఇట్టి సంఘటనపై మృతుని కొడుకు శేఖర్ తన తండ్రి అనారోగ్యంతో లేదా ఇతర కారణాల తో మరణించి ఉండవచ్చని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.దర్యాప్తులో భాగంగా మృతిని మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు.అనుమానస్పద మృతిగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# మెటుపల్లి పట్టణ ముస్లిం ప్రజలు

**కోరుట్ల నియోజకవర్గం జన సముద్రం న్యూస్ అక్టోబర్ 10**




మెట్టు పల్లి మా మనవి ఏమనగా ఇండోర్ (మధ్యప్రదేశ్) లో తేది: 02-10-2025 దసరా పండుగ సందర్భంగా గోషా మహల్ శాసనసభ్యుడు రాజా సింగ్ మహమ్మద్ ప్రవక్త ముస్లిం ల పట్ల అనుచిత వాక్యాలు చేయడం జరిగింది. ఆయన వాక్యాలు యావత్ ముస్లిం ప్రజలకు బాద కలిగించే విధంగా ఉన్నాయి. అంతే కాకుండా మత విద్వేషాలను రెచ్చ గొట్టే విధంగా ఉన్నాయి. ఆయనపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి. కావున మాయందు దయతలచి మహమ్మద్ ప్రవక్త ముస్లిం ల పట్ల అనుచిత వాక్యాలు చేసిన గోషా మహల్ శాసనసభ్యుడు రాజా సింగ్ పై తగు చట్టరీత్యా చర్యలు తీసుకోగలరని తమరిని సవినయంగా ప్రార్థిస్తున్నాము. మెటుపల్లి పట్టణ ముస్లిం ప్రజలు

# ఆర్ఎస్ఎస్ బిజెపి ప్రోద్భలంతోనే చీఫ్ జస్టిస్ గవాయ్ పై దాడి

- రాజీవ్ గృహకల్పలో ఐద్వా సీఐటీయూ నిరసన
- సీఐటీయూ,ఐద్వా మండల కార్యదర్శులు ఎన్ సబిత,చలగొండ అరుణ





**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (అక్టోబర్.10) జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-**
ఆర్ఎస్ఎస్ బిజెపి ఇటీవల కాలంలో దేశ యువతలో నింపుతున్న విద్వేషాల ఫలితంగానే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పై చెప్పుతో దాడి జరిగిందని,ఈ దాడికి ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్,ప్రధాని నరేంద్ర మోడీ పూర్తి బాధ్యత వహించాలని సీఐటీయూ ఐద్వా మండల కార్యదర్శులు ఎన్ సబిత చలగొండ అరుణ లు డిమాండ్ చేశారు.శుక్రవారం రోజున పోచారం మున్సిపాలిటి లోని రాజీవ్ గృహ కల్ప అంబెద్కర్ విగ్రహం వద్ద సీఐటీయూ ఐద్వా కార్యకర్తలు నిరసన కార్యక్రమం చేపట్టారు.అనంతరం వారు మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ ముసుగులో ఉన్న అరాచక న్యాయవాది రాకేష్ కిషోర్ తన బూటు విసిరి దాడికి పాల్పడినాడని,ఇది ఆర్ఎస్ఎస్ పథకం ప్రకారం చేసిన దాడి అన్నారు. దళితుడుగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉండటాన్ని ఆర్ఎస్ఎస్, బిజెపి జీర్ణించు కోలేకపోతుందన్నారు. ఇటీవల ఆర్ఎస్ఎస్ 100 ఏళ్ల వేడుకలకు జస్టిస్ గవాయి తల్లిని ఆహ్వానించగా ఆమె తిరస్కరించినందుకుగాను యూపీలో బిజెపి సర్కార్ బుల్డోజర్లతో ఇండ్లను కూల్చి వేస్తున్న సందర్భంగా జస్టిస్ గవాయి బుల్డోజర్ న్యాయం చెల్లదు.రాజ్యాంగ న్యాయం చెల్లుతుందని తీర్పునివ్వడం,మరికొన్ని న్యాయ తీర్పుల ఆధారంగా ఆర్ఎస్ఎస్, బిజెపి ఒక పథకం ప్రకారం కక్ష పెంచుకొని జస్టిస్ గవాయిపై ఉద్దేశపూర్వక దాడి చేసిందన్నారు.సనాతన ధర్మాన్ని అడ్డుకునే వారందరినీ ప్రతిఘటిస్తామని న్యాయవాది రాకేష్ కిషోర్ మాట్లాడుతున్నాడు.అంటే దాని వెనకాల ఆర్ఎస్ఎస్ కుట్ర ఉందన్నారు.ఇది వ్యక్తి విసిరిన చెప్పు కాదు.ఆర్ఎస్ఎస్ విసిరిన అగ్రకుల ఆధిపత్య విషర్పమని అన్నారు.ఈ దాడి రాజ్యాంగం పైన,దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ పైన అత్యున్నత న్యాయస్థానం పైన జరిగిన దాడిగా పరిగణించాలన్నారు.ఇలాంటి దాడులతో జస్టిస్ గవాయి ని బెదిరించడానికి ప్రయత్నం చేస్తే ఆయన ప్రతి సమాధానం తప్పక చెబుతారని అన్నారు.దేశ ప్రజలు జస్టిస్ గవాయికి అండగా నిలబడతారని ఆయన చెప్పారు. అత్యున్నత న్యాయస్థానాలలో కూడా ఆర్ఎస్ఎస్ మూక దాడులు ఆగట్లేదన్నారు. దేశ సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి అనేక కీలక తీర్పులు ఇచ్చే జస్టిస్ గవాయ్ దళితుడు కావడం వల్లే ఈ వివక్షకు ఒడిగడుతున్నారని చెప్పారు. సనాతన ధర్మంలో సమానత్వం ఉందా అని ప్రశ్నించారు. సనాతన ధర్మంలో సతీసహగమనం బాల్య వివాహాలు కుల వివక్ష అసమానతలు తప్ప,సనాతన ధర్మంలో సమానత్వం లేదన్నారు.ఈ దేశంలో ఎన్ని మత ధర్మాలు ఉన్నప్పటికీ అవి వ్యక్తిగతంగానే అమలు చేసుకోవచ్చుని, ఈ దేశంలో పుట్టిన ప్రతి పౌరుడు రాజ్యాంగబద్ధంగా మెదులుకోవాలని ఆయన కోరారు.ఈ దాడి పై ప్రధానమంత్రి పెదవులతో ఖండించడమే కాదు.పూర్తి బాధ్యత వహించి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.స్వాతంత్ర దినోత్సవం రోజున ప్రధాని మోడీ ఆర్ఎస్ఎస్ ను ఆకాశం ఎత్తుకు ఎత్తిన ప్రసంగం ఇటీవల వందేళ్ల ఆర్ఎస్ఎస్ వేడుకల సందర్భంగా దేశ యువతరంలో రెచ్చగొడుతున్నటువంటి విష బీజాల వల్ల ఈ దాడులు జరుగుతున్నాయన్నారు.దేశ అత్యున్నత న్యాయస్థానంలోనే అత్యున్నత పదవిలో ఉన్న వ్యక్తికి రక్షణ లేకుండా పోయిందన్నారు.బిజెపి,ఆర్ఎస్ఎస్ నీచసంస్కృతీ కి ఈ భౌతిక దాడి నిదర్శనం అన్నారు.మన రాష్ట్రంలో గత కొన్ని రోజుల క్రిందట సిద్దిపేట లో ఇద్దరు ఆర్ఎస్ఎస్ ముసుగులో ఉన్న న్యాయవాదులు సామాజిక మాధ్యమాలలో జస్టిస్ గవాయిపై అనుచిత వ్యాఖ్యలు కించపరిచారన్నారు. దేశవ్యాప్తంగా ఆర్ఎస్ఎస్ వెనుకాల ఉన్న లాయర్లందరూ జస్టిస్ గవాయ్ ఎడల ఈ వైఖరి కలిగి ఉన్నారంటానికి ఈ దాడి రుజువు చేస్తుందన్నారు.జస్టిస్ గవాయి పై దాడి కేవలం ఒక వ్యక్తి మాత్రమే చేసింది కాదన్నారు.అది ప్లాన్ ప్రకారం ఆర్ఎస్ఎస్ ముసుగులో జరుగుతున్న భౌతిక దాడులేనని చెప్పారు.తక్షణమే సుప్రీంకోర్టు న్యాయవాది రాకేష్ కిషోర్ బార్ కౌన్సిల్ సభ్యత్వం రద్దు చేయాలని,అతనిపై ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలన్నారు.దేశ ప్రజల మెదడులో విద్వేషాలను నింపుతున్న ఆర్ఎస్ఎస్ విష సంస్కృతి వల్లే ఈ భౌతిక దాడులు జరుగుతున్నాయని చెప్పారు.ఈ ఘటనను దేశంలోని ప్రజలందరూ ముక్తకంఠంతో ఖండించాలని ఆయన కోరారు.ఈ నిరసన కార్యక్రమంలో ఐద్వా ఉపాధ్యక్షురాలు కే అలివేలు,సహాయ కార్యదర్శి కె అనసూయ, పార్వతమ్మ, భారతమ్, మీనా ఠాగూర్,బి అంతిమ, ప్రమీల, నర్సమ్మ, సోనీ, శాంతి,ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

# మహేందర్ నాథ్ ని ఘనంగా సన్మానించారు.



**జనసముద్రం న్యూస్ అక్టోబర్ 10 ప్రతినిధి హుస్సేన్**
జగిత్యాల మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్గా ఎన్నికైన సిరిపురం మహేంద్ర నాథ్ సన్మానించిన భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసిఎస్ రాజు యువ న్యాయవాది జగిత్యాల్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సిరిపురం మహేంద్ర నాథ్ జగిత్యాల మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్గా ఎన్నికైనందున స్థానిక మార్కండేయ దేవాలయంలో భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా సన్మానించి స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది ఇట్టి సన్మాన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి కాశీనాథం చెట్ల గంగాధర్ వారిని ఉద్దేశించి మాట్లాడుతూ రాజకీయంగా ఇంకా ఉన్నత పదవులు పొందాలని ప్రజా సమస్యలు విషయంలో ముందుండాలని మాట్లాడారు ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు వేముల పోచమల్లు జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్ పద్మశాలి సంఘం అధ్యక్షులు జి ఆర్ గంగాధర్ కార్యదర్శి గాదాసు రాజేందర్ బండారి మల్లికార్జున్ బొందుకూరి శ్రీనివాస్ చారి కొత్తకొండ బాలన్న వేముల వేముల దేవరాజం కె ఆర్ కృష్ణ చిలుక రాజన్న మేడం పెల్లి గంగాధర్ నరేందుల శ్రీనివాస్ సిరిపురం గంగారాజం వడ్డేపల్లి మురళి మొదలైన వారు పాల్గొన్నారు

# జగిత్యాలలో కొత్త బస్టాండ్,పరిసర ప్రాంతాల్లో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించిన టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్.

- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐ పీ ఎస్ ఆదేశాల మేరకు, డీఎస్పీ రఘు చందర్ సూచన మేరకు.
- యువత డ్రగ్స్ వ్యసనానికి గురి కావద్దు
- డ్రగ్స్ సరఫరా చేసే వారిపై నిత్యం నిఘా




**జనసముద్రం న్యూస్ అక్టోబర్ 10 ప్రతినిధి హుస్సేన్**
జగిత్యాల పట్టణంలోని కొత్త బస్టాండ్ లో శుక్రవారం నాడు జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ ఆధ్వర్యంలో నార్కోటిక్ డాగ్, బీడీ టీం, పోలీస్ సిబ్బందితో కలిసి జగిత్యాల పట్టణంలో రద్దీగా ఉండే కొత్త బస్టాండ్, పరిసర ప్రాంతాల్లో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారని తెలిపారు. డ్రగ్స్ బారినపడి యువకులు వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ తెలిపారు. ముఖ్యంగా యువత డ్రగ్స్ వ్యసనానికి గురి కావద్దని, డ్రగ్స్ సరఫరా చేసే వారిపై నిత్యం దృష్టి పెడుతూ పట్టుకొని వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్. జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐ పీ ఎస్ ఆదేశాల మేరకు,డీఎస్పీ రఘు చందర్ సూచన మేరకు తనిఖీలు నిర్వహించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ తెలిపారు.

# కొనుగోల్లు కేంద్రాల్లో పారదర్శకంగా సాగేనా





**జనసముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్10 ఎల్లారెడ్డిపేట మండలం**
కొనుగోలు కేంద్రాల్లో వసతుల కల్పనకు రైతుల వినతి పీఏసీఎస్ కొనుగోలుకు 9 కేంద్రాలకు అనుమతి మరో అవకాశం కోసం కలెక్టరేట్‌కు గ్రామ ఐక్య సంఘం అధ్యక్షులు గత రబీ సీజన్‌లో మండలంలో అన్ని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళా సంఘాలకు కేటాయించడం కొన్ని కేంద్రాల్లో ఏ వివాదం లేకుండా కొనుగోల్లు విజయవంతంగా పూర్తి చేసినప్పటికీ కొన్ని కేంద్రాల్లో మాత్రం వెయిట్ లాస్ కింద అధిక తూకంపై విమర్శలు కూడా వచ్చాయి ఈ సారైనా వరిధాన్యం కొనుగోల్లు పారదర్శకంగా సాగుతాయా అంటూ కొందరు రైతులు అనుమానం వ్యక్తం చేస్తునారు ఈ సారి కలెక్టర్ హరిత ఆదేశాను సారం కొన్ని కొనుగోలు కేంద్రాలను సహకార సంఘాలకు కేటాయిస్తూ నిర్ణయం జరిగింది 9 సెంటర్లలో పిఎసిఎస్ కొనుగోల్లు అక్కపల్లి బండలింగంపల్లి దుమాల గొల్లపల్లి గుండారం కిషన్‌దాస్పేట కోరుట్లపేట నారాయణపూర్ తిమ్మాపూర్ కొనుగోలు కేంద్రాలు సహకార సంఘాలకు కేటాయించినట్లు ఆదేశాలు వచ్చినట్లు ఏపీఎం నర్సయ్య తెలిపారు అగ్రహారం అల్మాస్పూర్ బాకుర్‌పల్లి తండా బండలింగంపల్లి బొప్పాపూర్-1 బొప్పాపూర్-2 బుగ్గరాజేశ్వరతండా హరిదాస్ నగర్ కిష్టునాయక్‌తండా పదిర పోతిరెడ్డిపల్లి రాగట్లపల్లి రాజన్నపేట కొనుగోలు కేంద్రాలు ఐకేపీకి కేటాయించినట్లు ఆయన చెప్పారు మరో అవకాశం కోసం వివో అధ్యక్షురాల్లు ఈ నేపథ్యంలో కొందరు గ్రామైఖ్య సంఘం అధ్యక్షురాల్లు మరోమారు తమకు వరిధాన్యం కొనుగోలు నిర్వహణకు అవకాశం ఇవ్వాలని కలెక్టరేట్‌కు వెల్లారు కొన్ని కేంద్రాల్లో తూకం నిర్వహణ సరిగా జరిగినప్పటికీ కొన్ని ఒకటి రెండు కేంద్రాలు మాత్రం రైతుల పట్ల అశ్రద్ధ చూపినట్లు కొందరు రైతులు ఆరోపిస్తున్నారు గతంలో ఓ కొనుగోలు కేంద్రంలో సరైన విద్యుత్ సరఫరా ఏర్పాటు చేయకుండా పొల్లుపట్టే జాలీలు తెప్పించకుండా రైస్మిల్లర్లకు ప్రయోజనాలు చేకూర్చేలా వెయిట్ లాస్ కింద అదనపు తూకం పెట్టేందుకు తీసుకున్న నిర్ణయంలో కొందరు రైతులు అసహనం వ్యక్తం చేశారు సదరు వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో వరి ధాన్యం కొనుగోల్లు ప్రారంభించిన నాడు బ్యాగుకు 40 కిలోల 750 గ్రాముల కంటే అధనంగా పెట్టకూడదని చెప్పిన అధికారులు, నాయకులు తీరా కొనుగోల్లు ప్రారంభం అయిన తర్వాత వెయిట్ లాస్ కింద ఒక్కో బ్యాగుకు నిర్వాహకులు 42 కిలోల 3వందల గ్రాములు రైతుల చేత పెట్టించారు అదే గ్రామంలో మరో కొనుగోలు కేంద్రంలో ఒక్కో బ్యాగుకు 42 కిలోలు పెట్టినప్పటికీ వారిని పట్టించుకోకుండా వారికంటే అదనంగా తూకం వేయించారనే విమర్శలు వచ్చాయి దీంతో కొందరు రైతులు నిరసన తెలిపిన నేపథ్యంలో కొనుగోల్లు పూర్తయ్యే చివరి దశలో 42 కిలోలు పెట్టారు అప్పటి వరకు 42 కిలోల 3వందల గ్రాములు పెట్టిన రైతులు తమకు జరిగిన నష్టాన్ని ఎవరు భరిస్తారని ఆవేదన వ్యక్తం చేశారు ఇదే విధంగా మరో గ్రామంలోని కొనుగోలు కేంద్రంలో సైతం వెయిట్ లాస్ కింద ఏకంగా 43 కిలోలు పెట్టించారనే అరోపణలు వచ్చాయి. మండలంలో 9 కొనుగోలు కేంద్రాలు సహకారం సంఘాలకు కేటాయిస్తూ నిర్ణయం రాగా అన్ని కొనుగోల్లు కేంద్రాల్లో కొనుగోల్లు పారదర్శకంగా ఉండాలని తమ కష్టానికి నష్టం రాకుండా చూడాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు ఈ సారైనా కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేయాలని కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం పొల్లు పట్టేందుకు జాలీలు టార్పాలిన్ కవర్‌లు మాశ్చర్ యంత్రాలు తాగేందుకు మంచినీరు టెంట్ జాలీలు పట్టేందుకు విద్యుత్ సరఫరా సరిగా ఉండేట్లు చూడాలని పలువురు రైతులు కోరారు

# బ్రాహ్మణపల్లిలో వింజమూరు వైసీపీ నేతల సందడి



ఉదయగిరి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి స్వగ్రామమైన బ్రాహ్మణపల్లిలోని మేకపాటి నివాసంలో వింజమూరుకు చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు శుక్రవారం నాడు సందడి చేశారు.వరికుంటపాడు మండలంలోని విరువూరు గ్రామంలో నిర్వహించిన వైసీపీ ఆత్మీయ సదస్సుకు హాజరయ్యేందుకు వైసీపీ జిల్లా అధ్యక్షులు,మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి,శాసనమండలి సభ్యులు మేరుగ మురళి,వైసీపీ నియోజకవర్గం పరిశీలకులు కొడవలూరు ధనుంజయరెడ్డి,ఉదయగిరి వైసీపీ యువనేత మేకపాటి అభినవ్ రెడ్డిలు బ్రాహ్మణపల్లికి చేరుకున్నారు.ఈ క్రమంలో వింజమూరుకు చెందిన వైసీపీ నేతలు వారిని మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా కాకాణి గోవర్ధన్ రెడ్డి,మేకపాటి రాజగోపాల్ రెడ్డిలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం యొక్క వైఫల్యాలను క్షేత్ర స్థాయిలో ప్రజలకు తెలియజేసేందుకు మండల,గ్రామ స్థాయి నేతలు సమయాత్తం కావాలని పిలుపునిచ్చారు.పార్టీ నేతలు,కార్యకర్తలకు ఎల్లవేళలా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సంపూర్ణంగా సహాయ సహకారాలు అందించేందుకు సంసిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశారు. 2029లో వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో రానున్నది వైసీపీ 2.0 ప్రభుత్వమే అని తేల్చి చెప్పారు.కనుక నేతలు,కార్యకర్తలు రెట్టింపు ఉత్సాహంతో అడుగులు ముందుకు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ మండల మాజీ కన్వీనర్ పల్లాల ప్రసాద్ రెడ్డి,వింజమూరు సొసైటీ మాజీ అధ్యక్షులు మద్దూరి చిన్నికృష్ణారెడ్డి,నేతలు మండాది కొండారెడ్డి,లెక్కల సుధాకర్ రెడ్డి,చీమల హజరత్ రెడ్డి,మండాది ప్రసాద్ రెడ్డి,రొడ్డా కొండయ్య,లెక్కల శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలపై “గూడా” విస్తృత ప్రచారం




రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు పరుస్తున్న ప్రజా సంక్షేమ పథకాల గురించి వింజమూరు మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ గూడా నరసారెడ్డి విస్తృత స్థాయిలో ప్రచారం కల్పిస్తున్నారు.ఇందులో భాగంగా సంక్షేమ పథకాలను వివరిస్తూ మండలంలోని వివిధ ప్రధాన కూడళ్ళలో భారీ హోర్డింగులను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గూడా నరసారెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు మేనిఫెస్టోలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను అతి స్వల్ప వ్యవధిలోనే దిగ్విజయంగా అమలు చేయడం ఈ రాష్ట్ర చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడిన అధ్యాయంగా పేర్కొన్నారు.పెన్షన్ నగదు పెంపు,మహిళలకు ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు పంపిణీ,ఒక ఇంట్లో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే అంతమందికీ తల్లికి వందనం నిధులు జమ,రైతన్నల సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ,మెగా డిఎస్సీ,ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం తదితరాలను ఆచరణలో అమలు చేసిన ఘనత ఈ రాష్ట్రంలో ఒక్క కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.అదే విధంగా తాజాగా డబుల్ ఇంజిన్ సర్కార్ పాలనలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అద్భుత ఆలోచన మేరకు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ప్రక్రియ ద్వారా ఎన్డీఏ ప్రభుత్వం పేద మధ్యతరగతి వర్గాల ప్రజలకు సూపర్ గిఫ్ట్ ఇచ్చిందన్నారు.ఈ క్రమంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాలు మేరకు ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల విజయ పరంపరను గ్రామ గ్రామాన ప్రజలకు సంపూర్ణ స్థాయిలో తెలియ జేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని గూడా నరసారెడ్డి వెల్లడించారు.

# అంబర్పేట్ శంకర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ సర్పంచ్లు



**యాదాద్రి భువనగిరి జిల్లా (అక్టోబర్.10) జనసముద్రం న్యూస్ బీబీనగర్:-**
నిరుపేదలకు అండగా నిలబడే అంబర్పేట్ శంకర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన పడమటి సోమారం మాజీ సర్పంచ్ తలబోయిన గణేష్ యాదవ్,రాయరావుపేట మాజీ సర్పంచ్ బొర్ర సంతోష రమేష్.వారితో పాటు నాయకులు తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మధుర నగర్ పంచాయతీ కార్యదర్శిపై ఏసీబీ దాడులు

## లంచం తీసుకుంటూ పట్టుబడ్డ కార్యదర్శి అనిల్

**జనసముద్రం న్యూస్ ,అక్టోబర్ 10**
**కరీంనగర్ జిల్లా/చొప్పదండి/**

కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంలోని గంగాధరమండలం మధుర నగర్ గ్రామపంచాయతీ కార్యదర్శి అనిల్‌పై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు శుక్రవారం దాడులు నిర్వహించారు.

సమాచారం ప్రకారం, పంచాయతీ కార్యదర్శి ఏ4 అనిల్ ఒక వ్యక్తి వద్ద నుండి ఇందిరమ్మ ఇళ్ల బిల్లు చెల్లింపుల కోసం రూ.10,000 లంచం డిమాండ్ చేసినట్లు ఫిర్యాదు అందింది. బాధితుడు ఈ విషయంగురించిఏసీబీఅధికారులకు తెలియజేయగా, అధికారులు ముందస్తు ప్రణాళికతో ట్రాప్ ఏర్పాటు చేశారు.

అనంతరం,ఏసీబీబృందం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ఉచ్చు ఆపరేషన్‌లో అనిల్ లంచం స్వీకరిస్తున్న సమయంలోనే పట్టుబడ్డాడు.

ఆయనను అక్కడికక్కడే అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు,అనంతరం పంచాయతీ కార్యాలయంలో శోధనలు చేపట్టారు. ఈ క్రమంలో లంచం డబ్బుతో పాటు పలు సంబంధిత పత్రాలు, రికార్డులు స్వాధీనం చేసుకున్నారు.

ఏసీబీ డీఎస్పీ విజయ్ కుమార్ నేతృత్వంలో ఈ ఆపరేషన్ సాగింది.కేసు నమోదు చేసి విచారణ మొదలుపెట్టారు..

స్థానికంగాఈ ఘటన కలకలం రేపింది. గ్రామస్థులు, అధికారులుఈపరిణామంపై చర్చించుకుంటున్నారు.



గ్రామపంచాయతీ వ్యవస్థలో అవినీతి ముళ్లను తొలగించేందుకు ఏసీబీ చర్యలు కొనసాగుతాయని అధికారులు పేర్కొన్నారు.

## నిమ్మనపల్లె మండలంలో యువతి పై అత్యాచారం



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, అక్టోబర్ 10:-**

అన్నమయ్య జిల్లాలోని మదనపల్లె నియోజకవర్గం, నిమ్మనపల్లె మండలంలో యువతి పై యువకుడు అత్యాచారంకు ఒడిగట్టాడు. దీంతో ఆ యువకుడిపై పోలీసులు పోక్సో కేసు నమోదు చేసి, బాధితురాలని వైద్య పరీక్షల నిమిత్తం స్థానిక జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ఆ వివరాలు నిమ్మనపల్లె మండలంలో ఓ యువకుడిపై కేసు నమోదైంది. పోలీసుల వివరాల మేరకు నిమ్మనపల్లె మండలానికి చెందిన యువతి (17) మదనపల్లెలో డిగ్రీ చదువుతోంది. ఈనెల 3న కళ్యాణ్ అనే యువకుడు ఆమెను కాలేజీ నుంచి తీసుకెళ్లాడు. లైంగిక దాడికి పాల్పడినట్లు యువతి తన తల్లిదండ్రులకు చెప్పింది. తాను ఏమీ చేయలేదనేది కళ్యాణ్ వాదన. యువతి బంధవుల ఫిర్యాదుతో యువకుడిపై పోక్సో కేసు నమోదు చేశామని నిమ్మనపల్లె సబ్ ఇన్స్పెక్టర్ తిప్పేస్వామి తెలిపారు

## యార్లగడ్డ నేతృత్వంలో గన్నవరం అభివృద్ధి : వసంత

**గన్నవరం : నియోజకవర్గ జనసముద్రం ప్రతినిధి సురేష్**



గన్నవరం నియోజకవర్గంలో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై మాజీ హోం మంత్రి, అప్కాబ్ మాజీ చైర్మన్ వసంత నాగేశ్వరావు హర్షం వ్యక్తం చేశారు గురువారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వచ్చిన ఆయన యార్లగడ్డను కలిసి పలు అంశాలపై చర్చించారు గన్నవరంలో రహదారుల అభివృద్ధి పారిశ్రామిక అభివృద్ధికి, సంక్షేమ పథకాల అమలు చేయటంలో యార్లగడ్డ చేపట్టిన ప్రత్యేక చొరపై వసంత నాగేశ్వరావు అభినందించారు. యార్లగడ్డ నేతృత్వంలో గన్నవరం దశ, దిశ మారుతుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. అక్రమ మైనింగ్ అడ్డుకోవడం తోపాటు అవినీతి రహిత పాలనందిస్తున్న యార్లగడ్డ ను ప్రత్యేకంగా అభినందించారు. యార్లగడ్డ ను ఎమ్మెల్యే గా గెలిపించుకోవడం గన్నవరం నియోజకవర్గ ప్రజల అదృష్టంగా వసంత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

## హై స్కూల్ విద్యార్థులకు శంకర్ నారాయణ డిక్షనరీల పంపిణీ

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా అక్టోబర్ 10**

శుక్రవారం రోజు హుజూరాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్టు వారు కేశవపట్నం మండలంలోని మొలంగూర్ లో గల జిల్లా పరిషత్ హైస్కూల్ నందు 8,9, 10వ తరగతి చదువుతున్న 36 మంది విద్యార్థులకు 6000 రూపాయలు విలువచేసే శంకర్ నారాయణ డిక్షనరీలనుట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు దేశ్ముఖ్ శ్రీనివాస్, ముఖ్య అతిథిగా శంకరపట్నం సబ్ ఇన్స్పెక్టర్ శేఖర్ చేతుల మీదుగా అందించారు.



ఈ సందర్భంగా ముఖ్య అతిథి సబ్ ఇన్స్పెక్టర్ శేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల పాఠశాలలో మరింత బలోపేతము చెందుతాయని, తల్లి పేరు నా ఏర్పాటు చేసిన మధురమ్మ మెమోరియల్ ట్రస్టు ద్వారా నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ ప్రభుత్వ పాఠశాలలో చదివి విద్యార్థుల కోసం చేస్తున్న సేవా కార్యక్రమాలు అమూల్యమని తెలిపారు. ఇదే సందర్భంగా విద్యార్థులు సోషల్ మీడియా పట్ల, ఇతర చెడు అలవాట్ల పట్ల వ్యసనాల పట్ల దూరంగా ఉండాలని పోలీసు వ్యవస్థ దాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ ఉంటుందని విద్యార్థులు జాగ్రత్త ఉండాలని సూచించారు. విద్యార్థులు బాగా కష్టపడి చదివితే భవిష్యత్తు బాగుంటుందని చదవడం ఒక హాబిట్గా అలవాటు చేసుకోవాలని తెలిపారు.

ఈరోజు చదివిన చదివే రేపు భవిష్యత్తును నిర్ణయిస్తుందని తెలిపారు.

అనంతరం ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు దేశ్ముఖ శ్రీనివాస్ మాట్లాడుతూ మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ప్రభుత్వ సెక్టార్లలో చదివే విద్యార్థులకు అనేక సేవా కార్యక్రమాలు మధ్యాహ్న భోజనం చేయుటకు స్టీల్ ప్లేట్ల పంపిణీ, సైన్సు, మ్యాథ్స్ టాలెంట్ టెస్టులు నిర్వహించి బహుమతులు అందించడం,పరీక్షల సమయంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందించడం, మంచి మెరిట్ సాధించిన విద్యార్థులకు మెరిట్ అవార్డ్స్ ఇవ్వడం, విద్యార్థులందరికీ చేతిరాతపై పరీక్షలు నిర్వహించి బహుమతులు అందించడం,మధ్యాహ్న భోజన కార్మికులకు చీరలను అందించడం , చదువులో ముందుండి ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు పై తరగతులు చదువుటకు తోచిన ఆర్థిక సహాయం చేయడం, ఇవే కాకుండా సమాజంలో పేదవారిని దృష్టిలో పెట్టుకొని వారి అవసరాల అనుగుణంగా చాలా సేవ కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. అనంతరం ముఖ్య అతిథిగా వచ్చినటువంటి సబ్ ఇన్స్పెక్టర్ శేఖర్ ని మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకులు జగదీశ్వర్ శాలువాతో సన్మానం చేసినారు .

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందము బాబు, శారద,సుమలత, ఉమారాణి, రిటైర్డ్ సోషల్ వెల్ఫేస్ ఆఫీసర్ సురేష్ బాబు పాల్గొన్నారు.

## 2వసారి మాచర్ల రూరల్ పోలీస్ స్టేషన్ కు

## విచారణ నిమిత్తం హాజరైన పిన్నెల్లి బ్రదర్స్




**జనసముద్రంన్యూస్, మాచర్ల, వెల్దుర్తి , అక్టోబర్ 10**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని గుండ్లపాడు గ్రామంలో జరిగిన జంట హత్యల కేసులో పోలీసుల ఆదేశాల మేరకు రెండవసారి రూరల్ పోలీస్ స్టేషన్ నందు విచారణకు పల్నాడు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, మాచర్ల మాజీ శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మరియు యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి లు శుక్రవారం విచారణకు హాజరయ్యారు.

## ఆంధ్రప్రదేశ్ రాజదానినుండి భూగర్భగనులశాఖ, డైరెక్టర్ ద్వారా పత్రిక లోవెలుబడిన

## ప్రకటనగురించి తిరస్కారంతెలియ జేస్తూన్న బకులూరుపంచాయతీప్రజలు.

- .పంచాయతీ గ్రామసభ తీర్మానం ఏది?
- .గ్రామ ప్రజలఅంగీకారంలేదు
- .ఏ పర్మిషన్ తో భూగర్భగనులత్రవ్వకానికి అనుమతి ఉంది
- .జీ.ఓ నెంబర్ ఏది?



**జనసముద్రంన్యూస్ అక్టోబర్ తేది 10**

అల్లూరిసేతారామ రాజు జిల్లా కొయ్యురు మండలం బకులూరు పంచాయతీలో రంగురాళ్ళ కొండ ఉంది గ్రామ పంచాయతీ ప్రజలకు వర్తించే ఈ కొండను త్రవ్వకానికి అమరావతి ఆంధ్రప్రదేశ్ రాజదానినుండి భూగర్భగనుల శాఖ డైరెక్టర్ నుండి అనుమతివచ్చినట్లు పత్రిక ప్రకటనచూసిన పంచాయతీ ప్రజలు కోపంతో మండి పడుతున్నారు. పెద్దలు, గ్రామస్తులు,, పంచాయతీ సర్పంచ్ వార్డుసభ్యులు ఎవ్వరికి తెలియ జేయకుండా ఇద్దరు ముగ్గురు వ్యక్తిల ద్వారా అనుమతి ఉత్తర్వులు జారీ చేయటం ఎంత వరకు ఇది న్యాయం అని ప్రజలు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ప్రజల యొద్దకువచ్చి ప్రజల అంగీకారంతో,, గ్రామసభనిర్వహించన,,తర్వాత ప్రజల ఇష్టాలు, నిర్ణయాలు తెలుసుకొని ముందుకుకొనసాగాలని పంచాయతీపిసాకమిటీ,సర్పంచ్, సామజికకార్యకర్తలు, గ్రామ పెద్దలు కోరుకుంటున్నారు. 37.99ఎకరాల రంగు రాళ్ళ క్వారీ పొట్టిక సత్యనారాయణ పేరుతో ఉన్నది నెల్లిపూడిగ్రామ స్తుడికి ఎలా పట్టాఇచ్చారు. ఈవిషయం లో సూత్రాదారి ఎవరు?

రెవిన్యూ డిపార్ట్మెంట్ మండలఅధికారి తహసీల్దార్, వివరాలుఇవ్వాలనీ ప్రజలు డిమాండ్.తప్ప కుండా గ్రామసభ నిర్వహించాలని,ఫారెస్ట్ అధికారులుకూడ పట్టించుకోవాలని భూగర్భగనులత్రవ్వకం విషయం లోబకులూరుపంచాయతీలోనాలుగు గ్రామాలలోఉన్న ప్రజలువ్యతిరేకిస్తున్నట్లు. నివేదిక ఉన్నతఅధికారులకు చేరవెయ్యాలని మండలఅధికారులను విన్నపంపత్రిక ద్వారా తెలియ జేస్తున్నప్రజలు.ఈ విషయం జిల్లా కలక్టర్ దినేష్, కుమార్( ఐ. ఏ. ఎస్ )ఐ. టీ. డి ఏ. పి. ఓ. తిరుమణి శ్రీపూజపట్టించు కొని న్యాయం చెయ్యాలనీ కోరుతున్నాప్రజలు.

## 24, 25వ వార్డుల్లో జరిగిన సూపర్ జీఎస్టీ -

## సూపర్ సేవింగ్స్ పై అవగాహన కార్యక్రమం

**జనసముద్రంన్యూస్, మాచర్ల, అక్టోబర్ 10 :**



పల్నాడు జిల్లా మాచర్ల నియోజికవర్గ శాసన సభ్యులు, మాచర్ల నియోజికవర్గ అభివృద్ధి ప్రధాత జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు మాచర్ల పట్టణంలోని స్థానిక 24, 25వ వార్డులకు సంబంధించిన సచివాలయంలో ఆరు సచివాలయాల ఏఎన్ఎంలు మరియు ఆశావర్కర్ల ఆధ్వర్యంలో జరిగినటువంటి సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమంలో మాచర్ల నియోజికవర్గ తెలుగు యువత కోమటి వీరు, 24వ మరియు 25వ వార్డు ఇంచార్జులు దొడ్డా చందు, బొమ్మరబోయిన పూర్ణచంద్రరావు మరియు సచివాలయం సిబ్బంది పాల్గొని వార్డుల ప్రజలకు సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ గురించి వివరించారు.

## సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ గురించి

## 8వ వార్డులో జరిగిన అవగాహన కార్యక్రమం



**జనసముద్రంన్యూస్, మాచర్ల, అక్టోబర్ 10**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం లోని 8వ వార్డు సచివాలయం పరిధిలో శుక్రవారం సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించటం జరిగింది.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మద్దిగపు చిన్న వెంకట్రామిరెడ్డి, మద్దిగపు శ్రీనివాసరెడ్డి, 86వ బూత్ ఇంచార్జ్ భాగం హనుమంతురావు, 86వ బూత్ కో ఇంచార్జ్ రెంటాల పుల్లారావు, 62వ బూత్ ఇంచార్జ్ వంకాయల పాటి రాజీవ్ కుమార్, యూనిట్ ఇంచార్జి పీట్లవీడి కిరణ్ కుమార్, 98వ బూత్ ఇంచార్జ్ గెల్లిపోగు మరియదాసు, క్లస్టర్ఇంచార్జ్వంకాయలపాటికోటేశ్వరరావుపాల్గొన్నారు.

## జడ్.పి.హెచ్.ఎస్ వల్భపూర్ పాఠశాల సమస్యలను పరిశీలించిన సమాచార హక్కు చట్టం సాధన కమిటీ నాయకుడు

## సమాచార హక్కు చట్టం సాధన కమిటీ మండల ఉపాధ్యక్షుడు పొన్నబోయిన మధుకర్









**ఎల్కతుర్తి మండలం ,జనసముద్రం న్యూస్ 10 అక్టోబర్**

ఎల్కతుర్తి మండలంలోని వల్బాపూర్ గ్రామ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో కొనసాగుతున్న ప్రాథమిక సౌకర్యాల లోపాలపై సమాచార హక్కు చట్టం సాధన కమిటీ మండల ఉపాధ్యక్షుడు పొన్నబొయిన మధుకర్ శుక్రవారం ప్రత్యక్షంగా పర్యటించారు.

పాఠశాలను సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పాఠశాలలో బాత్రూముల పరిస్థితి దయనీయంగా ఉందని, వాడకానికి నీటి సరఫరా సరిగా లేక విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. బోరు ఉన్నప్పటికీసరిగాపనిచేయకపోవడం,బాత్రూములను శుభ్రం చేయకపోవడం వల్ల చెత్తాచెదారం పేరుకుపోయి దుర్గంధం వ్యాపిస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.మధుకర్ మాట్లాడుతూ,

విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని పాఠశాలలోని తాగునీటి, పారిశుద్ధ్య సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులు చర్యలు తీసుకోవాలి.

ఈ సమస్యలను ఎవరూ పట్టించుకోవడంలేదు, ఇది చాలా బాధాకరం,అని అన్నారు.

ంపాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కూడా తమ సమస్యలను వివరించారు. చెప్పినట్లు బాత్రూములు శుభ్రం చేయకపోవడంతో వాడటానికి వీలు లేకపోవడం, నీరు లేక తరగతుల మధ్య విరామ సమయంలో ఇబ్బందులు ఎదుర్కోవడం వంటి పరిస్థితులు నెలకొన్నాయని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా మధుకర్ సంబంధిత విద్యా శాఖాధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తక్షణమే స్పందించి వల్బాపూర్ పాఠశాల సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ బద్దం సుదర్శన్ రెడ్డి, ఉపాధ్యాయులు కే.శ్రీనివాస్ రెడ్డి, జి వెంకటస్వామి, టి. వెంకట సుహాసిని, టి. పద్మలత విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా ప్లంబర్

## యూనియన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష

**జనసముద్రంన్యూస్ ప్రతినిధి అక్టోబర్ 10**



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్లంబర్ యూనియన్ ఆధ్వర్యంలో సిరిసిల్ల మెగా కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు వర్ష కంటి ఆసుపత్రి వారు సౌజన్యంతో ఈరోజు సిరిసిల్ల పట్టణంలోని వెంకంపేట లో జిల్లా ప్లంబర్ యూనియన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు

ఈ శిబిరంలో సుమారు 200 మంది కంటి పరీక్షలు చేయించుకొని తక్కువ ధరకే కంటి అద్దాలు పొందారు అవసరం ఉన్నవారికి ఆపరేషన్ చేస్తామని తెలిపారు

ఈ కార్యక్రమాలలో రాజన్న సిరిసిల్ల జిల్లా ప్లంబర్ యూనియన్ అధ్యక్షులు రాజకుమార్ ఉపాధ్యక్షులు సలీం కోశాధికారి ముకుంద ప్రధాన కార్యదర్శి దేవరాజు వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ మరియు వారి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మీద ప్రశ్నించే అర్హత వైసిపికి లేదు.



**కొయ్యూరు,జనసముద్రం న్యూస్.అక్టోబర్ తేది10**

అల్లూరి జిల్లా,కొయ్యూరు మండల వైసీపీ నాయకులు ఎన్డీఏ కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత లేదని కూటమి నాయకులు బిజేపి మండల వైస్ ప్రెసిడెంట్ కుంచేటి చందర్రావు,పెసా అధ్యక్షులు కొర్రా త్రినాధ్,69వ భూత్ అధ్యక్షులు కొర్రా కొండబాబు తీవ్రంగా హెచ్చరించారు. ఎందుకంటే,గత ఐదు సంవత్సరాల పాలనలో పథకాల పేర్లతో ప్రజలను మోసం చేసి, అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. ఇప్పుడు ఎన్డీఏ ప్రభుత్వం ప్రజలకు నిజమైన పథకాలు అమలు చేస్తుంటే ఓర్వలేకపోతున్నారు.

అలాగే రాష్ట్ర అభివృద్ధితో ముందుకు పయనిస్తుంటే చూస్తుండలేక,అనవసర విమర్శలకు దారితీస్తున్నారు.అందుకే వెంటనే మండల వైసీపీ అధ్యక్షుడు బిడిజానా అప్పారావు తన అధికార పార్టీ పాలనలోని లోపాలపై ఆత్మవిమర్శ చేసుకోవాలని హెచ్చరించారు.

గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉన్నప్పుడు ఆటో డ్రైవర్లకు రూ.10,000 మాత్రమే ఇచ్చారు.

కానీ ఇప్పుడు ఎన్డిఏ ప్రభుత్వం నేరుగా రూ.15,000 ఇస్తోంది. "మేం పెట్టిన పథకాలని చెప్పడం వైసీపీ నాయకులు చెప్పడం సరికాదు.ఈ పథకాలు ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం పని చేస్తోంది. అర్హత కలిగిన వాహన మిత్ర దారులు(ఆటో డ్రైవర్లు)ఈ పథకాలతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.అయినా,కూటమి నాయకులు సంబరాలు చేసుకుంటూ,ప్రజల సంతోషాన్ని విమర్శించడం సరికాదని కూటమి నాయకులు హెచ్చరించారు.

# రామాలయం విగ్రహాలు మాయం:

## 24 గంటల్లో నిందితులు అరెస్టు చేసిన చింతలపూడి పోలీస్

**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి అక్టోబర్ 10**



నిన్న (09-10-2025) చింతలపూడి మండలం రెచర్ల పంచాయతీ రెండవ మైలు తండా వద్ద ఉన్న రామాలయం నుండి విగ్రహాలు మాయమయ్యాయి.

రామాలయం తన సొంత స్థలంలో ఉందని చెప్పి, గుడిలోని విగ్రహాలను తొలగించి మాయం చేసినట్టు కేసు నమోదయింది.

ఈ ఘటనలో గ్రామానికి చెందిన దారావతు బాలు, దారావతు మంగమ్మ, దారావతు కృష్ణమూర్తి ప్రధాన నిందితులుగా గుర్తించబడ్డారు. ఫిర్యాదుదారుడు ధరవతు దీప్లి ఆయనపై ఫిర్యాదు చేశారు.

సర్కిల్ ఇన్స్పెక్టర్ క్రాంతికుమార్, సబ్ ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్ తెలిపారు, నిందితులను అరెస్ట్ చేసి, దర్యాప్తు భాగంగా మాయం అయిన విగ్రహాలను చింతలపూడి మండలం నాగిరెడ్డిగూడెం ప్రాజెక్ట్ సమీపంలో స్వాధీనం చేసుకున్నారు.

# చింతలపూడి పరిధి లోని పలు మద్యం షాపులను మరియు ఒక రెస్టారెంట్ అండ్ బార్ ను ఆకస్మిక తనిఖీ లు నిర్ణయించి ఎక్స్ఛేంజి వారు






**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి అక్టోబర్ 10**

ఏలూరు. ఏ.ఆవులయ్య వారి ఆదేశాలు ప్రకారము చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఎక్సైజ్ అధికారులు మరియు సిబ్బంది కలిసి చింతలపూడి మండలం లో గల ఎర్రగుంటపల్లి గ్రామము లో ఎక్సైజ్ నేరములు కొరకు దాడులు నిర్వహించగా , చవటపల్లి మరియమ్మ వద్ద నుండి (2) లీటర్లు నాటు సారాయి ను స్వాధీన పరచుకొని , ఆ మహిళ పై కేసు నమోదు చేయడమైనది!

అలాగే ఈ రోజు చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ పరిధి లోని పలు మద్యం షాపులను మరియు ఒక రెస్టారెంట్ అండ్ బార్ ను ఆకస్మిక తనిఖీ లు నిర్ణయించి , ఎక్సైజ్ షాపు మరియుబార్‌రూల్స్‌లనుతప్పనిసరిగాపాటించవలసినది గా, సూచించడమైనది!

ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ ఎస్.ఐ.అబ్దుల్ ఖలీల్ , జె.జగ్గారావు మరియు సిబ్బంది పాల్గొన్నారని చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ సి.ఐ.పి.అశోక్ తెలిపినారు!

# రమేష్ కన్నా శబరిమల మహా పాదయాత్ర






**- 18 సార్లు మహా సంకల్ప దీక్షలో భాగంగా ఆరవ సారి యాత్ర**

**- 1600 కిలోమీటర్లు పాదయాత్ర**

**జనసముద్రం రామకృష్ణాపూర్ అక్టోబర్ 10**

18 సార్లు మహా పాదయాత్ర సంకల్పంతో మాల ధరించిన మొదటి సారి నుండి పాదయాత్రగా బయలుదేరుతున్నటువంటి చంద్రగిరి రమేష్ కన్నా గురు స్వామి ఆరవసారి శ్రీ విజయ గణపతి దేవాలయం రామకృష్ణాపూర్ నందు మాల ధరించి కరీంనగర్ నాగరాజు గురు స్వామి ఆధ్వర్యంలో సుమారు 150 మంది స్వాములతో ఈనెల 12వ తేదీ ఆదివారం మహాపాదయాత్రగా బయలుదేరి నవంబర్ నెల 26వ తేదీన సుమారు 1600 కిలోమీటర్లు పాదయాత్ర చేస్తూ సన్నిధానం చేరుకొని స్వామివారి అభిషేకంలో పాల్గొని యాత్రను ముగించనున్నారు.ఈసందర్భంగా రమేష్ కన్నా మాట్లాడుతూ నా ఊరి ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని సర్వతో ముఖాభివృద్ధి చెంది అందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ,లోక కళ్యాణార్థమే ఈ మహా సంకల్ప యాత్ర చేస్తున్నానని అన్నారు.

కృష్ణమూర్తి గురుస్వామి మాట్లాడుతూ మహాసంకల్పంతో మహాపాదయాత్రకు బయలుదేరుతున్న కన్నా గురుస్వామికి ఆ హరిహరసుతుడు అయ్యప్ప స్వామి కరుణాకటాక్షాలు వెను వెంటనే ఉంటూ పాదయాత్ర విజయవంతంచేసుకునితిరిగి రావాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఉప్పలయ్య గురుస్వామి,కాసర్ల కుమారస్వామి,శ్రీధర్ రెడ్డి,కనుకుంట్ల వెంకన్న,కనుకుంట్ల శ్రీనివాస్ గురు స్వామి,లంక రామస్వామి గురు స్వామి,వేముల హరిప్రసాద్,ప్రభాకర్,

# వ్యక్తి ప్రాణాలను కాపాడిన ఏఆర్ కానిస్టేబుల్‌కు జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారి ప్రశంసలు మరియు రివార్డ్ ప్రకటించిన ఎస్పీ

**జనసముద్రం న్యూస్, మదనపల్లి, అక్టోబర్ 10:**

మదనపల్లెలోబావిలో దూకి ఆత్మహత్యకు యత్నించిన యువకుడికి పునర్జన్మ ఇచ్చిన పోలీస్.అన్నమయ్య జిల్లా, మదనపల్లెలో అత్యంత ధైర్యం, చాకచక్యం ప్రదర్శించి ఓ వ్యక్తి ప్రాణాలను కాపాడిన ఏఆర్ కానిస్టేబుల్ 1523 ఎస్.అమరనాథ్ ను జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారు ఘనంగా ప్రశంసించారు.

తన విధి పట్ల అమరనాథ్ చూపిన నిబద్ధత, సాహసం ఎంతో మందికి ఆదర్శప్రాయమని ఎస్పీ గారు కొనియాడారు.

**వివరాల్లోకి వెళితే..**

బెంగళూరుకు చెందిన చెంగాచారి (26) తన భార్య శశి, కుమారుడితో కలిసి గురువారం మదనపల్లెలోని ఓ ప్రముఖ ఆలయానికి వచ్చారు.

తిరిగి వెళ్లే క్రమంలో భార్యాభర్తలు గొడవపడటంతో, భార్య తిట్టిందన్న మనస్తాపంతో చెంగాచారి చేతి నరాలు కోసుకుని స్థానిక మడికయిల శివాలయానికి సమీపంలో ఉన్న 'కోడుగుడ్డు బావి' లో దూకి



ఆత్మహత్యకు యత్నించాడు.

బావిలోని చెట్ల కొమ్మలను పట్టుకుని రాత్రంతా సహాయం కోసం గట్టిగా అరుస్తున్న అతడిని ఉదయం అటుగా వెళ్తున్న పాదచారులు గుర్తించారు.

అదే సమయంలో తన పిల్లలను స్కూలుకు తీసుకెళు న్న మదనపల్లి రూరల్ సర్కిల్ సీఐ సత్యనారాయణ డ్రైవర్, ఏఆర్ కానిస్టేబుల్ అమరనాథ్ విషయాన్ని తెలుసుకున్నారు.

ఎలాంటి ఆలస్యం చేయకుండా, వెంటనే తాడు సాయంతో బావిలోకి దిగి చెంగాచారిని సురక్షితంగా వెలికి తీసి ప్రాణాలు కాపాడారు.

కానిస్టేబుల్ సాహసానికి "శభాష్ పోలీసన్నా" అంటూ స్థానికులు అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా

జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారు, ఏఆర్ కానిస్టేబుల్ ఎస్.అమరనాథ్ ను అభినందిస్తూ.

"ప్రాణాలను పణంగా పెట్టి, సమయస్ఫూర్తితో ఓ వ్యక్తి ప్రాణాలను కాపాడిన కానిస్టేబుల్ ను నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. విధి నిర్వహణలో అమరనాథ్ చూపిన సాహసం, నిబద్ధత ప్రశంసనీయం. మా పోలీస్ సిబ్బంది కేవలం శాంతిభద్రతల పరిరక్షణకే కాకుండా, ఆపదలో ఉన్న పౌరులను కాపాడేందుకు కూడా ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని ఈ సంఘటన రుజువు చేసింది.

పోలీస్ శాఖకే గర్వకారణంగా నిలిచిన కానిస్టేబుల్ అమరనాథ్‌కు రివార్డు ఇవ్వాల్సిందిగా నిర్ణయించడం జరిగింది. ఇది జిల్లాలోని మిగతా పోలీస్ సిబ్బందికి ఆదర్శంగా నిలుస్తుందని ఆశిస్తున్నాను అన్నారు."

# ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన కార్యక్రమ జిల్లాకు ఒక వరం కానుంది.

## చైర్మన్ లంక దినకర్..జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

**రాయచోటి, జనసముద్రం న్యూస్ అక్టోబర్ 10:**

ప్రధానమంత్రి ధనధాన్య కృషి యోజన కార్యక్రమం అన్నమయ్య జిల్లాకు ఒక వరం కానుందని 20 పాయింట్ల కార్యక్రమం చైర్మన్ లంక దినకర్ పేర్కొన్నారు.

శుక్రవారం ఉదయం రాయచోటి కలెక్టరేట్లోని పి జి ఆర్ ఎస్ హాల్లో 20 పాయింట్ల కార్యక్రమం చైర్మన్ లంక దినకర్, జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తో కలిసి అక్టోబర్ 11న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించే ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన కార్యక్రమంపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా లంకా దినకర్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్లోని నాలుగు జిల్లాలను ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ధన్యవాదాలు తెలిపారు. అన్నమయ్య జిల్లాకు అతి పెద్ద వరం వరించిందన్నారు. 'ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన' పథకంలో అన్నమయ్య జిల్లా కు చోటు లభించిందన్నారు. దేశంలో 100 ఆకాంక్షిత వ్యవసాయ జిల్లాలలో ఈ పథకం అమలు చేయనుండగా అందులో అన్నమయ్య జిల్లాకు చోటు లభించిందన్నారు.

ఈ పథకానికి 2025-26 ఆర్థిక సంవత్సరం నుంచి ఆరేళ్లపాటు ప్రతి ఏటా రూ.24,000 కోట్ల రూపాయలను కేటాయిస్తారన్నారు. ప్రతి రాష్ట్రం నుంచి కనీసం ఒక జిల్లాను ఈ పథకానికి ఎంపిక చేస్తున్నారన్నారు. వ్యవసాయంలో తక్కువ ఉత్పాదకత, క్లిష్టతర వ్యవసాయ పరిస్థితులు మరియు సగటున తక్కువ వ్యవసాయ రుణాలు తీసుకునే పరిస్థితులు ఉండే కనీసం ఒక జిల్లాను ఆకాంక్షిత




వ్యవసాయ జిల్లాగా తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. వ్యవసాయం ఉత్పాదకత పెంపు, వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా పంటల మార్పు మరియు సానుకూల వ్యవసాయ పద్ధతులను అనుకరించేలా చేయడం, పంచాయతీ మరియు బ్లాక్ స్థాయిలో పంట కోత అనంతరం పంట నిల్వకు అవసరమైన చర్యలు, నీటి వనరుల లభ్యతను పెంచడం, స్వల్ప మరియు దీర్ఘకాలిక రుణాల లభ్యత అనే 05 లక్ష్యాలతో ఈ పథకం అమలవుతుందన్నారు. కేవలం వ్యవసాయ శాఖ మాత్రమే కాకుండా గ్రామీణ అభివృద్ధి, సహకార, ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమలు, పశుసంవర్ధక, పాడి, మత్స్య తదితర రంగాలకు నీతి ఆయోగ్ నాబార్డ్ తదితర శాఖలు మరియు రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఆకాంక్షిత వ్యవసాయ జిల్లాలలో రైతుల జీవితాలను మెరుగుపరచడానికి కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. మొత్తం 11 శాఖలకు సంబంధించిన 36 కేంద్ర ప్రభుత్వ పథకాలను రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు జోడించి 73 సూచికలలో కనీసం 46 సూచికల ఫలితాలను రాబట్టే విధంగా ఈ కార్యక్రమం అమలవుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లాకు చోటు లభించడం కోసం ఎంతో కృషి చేశానని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి లేఖల ద్వారా తన అభ్యర్థనను తెలపడం జరిగిందని, తన అభ్యర్థనకు స్పందనగాప్రధానమంత్రిమరియుముఖ్యమంత్రివర్యుల చొరవతో అన్నమయ్య జిల్లా ఈ పథకంలో భాగస్వామ్యం అయ్యిందన్నారు.

తాను అన్నమయ్య జిల్లాను ఎంచుకోవడానికి కారణాలను వివరిస్తూ.... ఈ సంవత్సరం జనవరిలో కలెక్టరేట్కు వచ్చి వివిధ ప్రభుత్వ పథకాలపై సమీక్ష చేసినప్పుడు అన్నమయ్య జిల్లా దయనీయస్థితి అర్థమైందని అన్నమయ్య జిల్లా భౌగోళిక మరియు వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఆకాంక్షిత జిల్లాలలో చోటు కల్పించేందుకు కృషి చేయాలని నిర్ణయించుకున్నాను అన్నారు. ప్రస్తుతం ఉన్న డబుల్ ఇంజన్ సర్కార్ అన్నమయ్య జిల్లా అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని జిల్లా ప్రజలందరూ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఎంపిక కావడం సంతోషకరమని,

ఈ కార్యక్రమం ద్వారా వ్యవసాయం, పాడి పరిశ్రమ, ఉద్యానవనం మరియు ఇతర అనుబంధ రంగాలు జిల్లాలో అభివృద్ధి చెందుతాయని ఆకాంక్షించారు.

ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్, శ్రీశైలం దేవస్థానం చైర్మన్ రమేష్ నాయుడు, డిఆర్ఓ మధుసూదన్ రావు, రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# హైకోర్టు స్టే ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ బీసీ సంఘాల ఆధ్వర్యంలో రాస్తా రోకో



**జనసముద్రం మంచిర్యాల అక్టోబర్ 10**

మంచిర్యాల జిల్లా కేంద్రంలో బీసీ సమాజ్,బీసీ జేఏసీ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా లో బీసీలకు వ్యతిరేకంగా హైకోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా రాస్తా రోకోను నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్,బీసీ జేఏసీ జిల్లా అధ్యక్షులు వడ్డేపల్లి మనోహర్ లు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 70 సంవత్సరాలు అవుతున్నా బీసీలకు రావాల్సిన హక్కులు రాకుండా పోవడం వల్లబీసీలువెనుకబాటుతనానికిగురవుతున్నారని,రాష్ట్రంలో అనేక రకమైన బీసీ ఉద్యమాల ఫలితంగా కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని బీసీ ప్రజలందరికీ హామీ ఇచ్చి ఆమేరకు రాష్ట్రంలో బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తూ జీవోను తీసుకొని రావడం జరిగింది.

ఆ మేరకు స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు కల్పిస్తూ ముందుకు పోతున్న తరుణంలో అగ్రవర్ణాలైన రెడ్డిలు ఈ బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ ఇచ్చిన జీవో కు వ్యతిరేకంగా హైకోర్టుకు వెళ్లడం జరిగింది.నిన్న హైకోర్టులో బీసీలకు ఇచ్చిన రిజర్వేషన్ను ఆపుతూ స్థానిక సంస్థల ఎన్నికలను ఆపడం జరిగింది.ఈ తీర్పు బీసీ మెజార్టీ ప్రజల మనోభాలకు వ్యతిరేకంగా ఉందని అన్నారు.ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ టిఆర్ఎస్ బీజేపి పార్టీలు ఇప్పటికైనామెజారిటీప్రజలైన బీసీలకు అనుకూలంగా వ్యవహరించి బీసీలకు దక్కాల్సిన విద్యా,ఉద్యోగ, రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లను కల్పించడానికి ముందుకు రావాలని డిమాండ్ చేయడం జరిగింది.అదేవిధంగా కాంగ్రెస్,టిఆర్ఎస్ బీ జెపిలో ఉన్న బీసీ నాయకులందరూ ఏకతాటిపైకి వచ్చి బీసీ ప్రజలకు రావాల్సిన రిజర్వేషన్లు సాధించడంలో ముందుండాలని లేనిపక్షంలో బీసీ ప్రజలముందుమిమ్ములనుదోషులుగా నిలబెడతామని హెచ్చరించడం జరిగింది.ఇప్పటికైనా హైకోర్టు కు అన్ని రాజకీయ పార్టీలను బీసీ రిజర్వేషన్ల పైన తమ అభిప్రాయాలు చెప్పాలని డిమాండ్ చేయడం జరిగింది.రాష్ట్ర ప్రభుత్వం అన్ని బీసీ సంఘాలను,అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని బీసీల రిజర్వేషన్ల ను 9 షెడ్యూల్లో పెట్టడం కోసం కేంద్రం పైన ఒత్తిడి తీసుకొని రావాల్సిందిగా సూచించడం జరిగింది.కాంగ్రెస్, టిఆర్ఎస్,బీజెపి పార్టీలు బీసీల ప్రజల మనోభావాలతో చెలగాటం ఆడితే రాబోవు కాలంలో రాష్ట్రాన్ని స్తంభింప చేయడం జరుగుతుందని, అగ్రవర్ణాలు బీసీలకు రావాల్సిన హక్కులకు అడ్డుపడితే తెలంగాణలో అగ్రవర్ణ ఎమ్మెల్యేలు ఎంపీలకు ఓట్లతో బుద్ధి చెప్తామని ఈ సందర్భంగా హెచ్చరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు కర్నే శ్రీధర్,ఏదునూరి రమేష్,విద్యార్థి ఉద్యమ నాయకుడు చేరాల వంశీ,బొలిశెట్టి లక్ష్మణ్,గరిగే చేరాలు, వైద్య భాస్కర్,వైద్య రవి,కట్కోజుల రమణాచారి,వీకంటి రవీందర్,నరసింహచారి,రాళ్లబండిరాజన్న,తదితరు లు పాల్గొన్నారు.

# విదేశీ ఉద్యోగ అవకాశాలకు దరఖాస్తుల స్వీకరణ ,

## మంచిర్యాల జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ,

**జనసముద్రం న్యూస్ అక్టోబర్ 10, 2025:**
**మంచిర్యాల జిల్లా ప్రతినిధి**

తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్) ఆధ్వర్యంలో కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీల శాఖకు చెందిన నమోదిత నియామక సంస్థ, రాష్ట్రానికి చెందిన అర్హత, నైపుణ్యం/అర్ధ నైపుణ్యం గల కార్మికులకు విదేశీ ఉద్యోగ అవకాశాలను కల్పించడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. టామ్ కామ్ గ్రీస్ లో హాస్పిటాలిటీ, నిర్వహణ, సేవా రంగాలలో వివిధ పాత్రలలో 1 వేయి విదేశీ ఉద్యోగ అవకాశాలను పొందిందని, హోటల్ మేనేజ్మెంట్ లో డిప్లమా/డిగ్రీ అర్హత కలిగిన వారు, ప్రభుత్వ అనుమతితో నైపుణ్య ధ్రువీకరణ పొందిన అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఉచిత వసతి, భోజనం, బీమా అందించడం ఒజరుగుతుందని, చివరి నెల జీతంతో విమానం టికెట్ ఖర్చులు తిరిగి చెల్లించబడతాయని, 8 గంటల పనిం 45 నిమిషాల విరామం, అదనపు పనిగంటలకు అదనపు వేతనం ఉంటాయని, ఆంగ్ల భాషలో నైపుణ్యం కలిగి ఉండాలని, వీసా, ఖర్చులు అభ్యర్థి వహించాలని తెలిపారు.

ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు తమ నవీకరించబడిన రెజ్యూమ్ నుtomcom.resume@gmail.com కు ఈ - మెయిల్ చేయాలని, ఇతర వివరాలకు 9440052081, 9440051452 నంబర్లు, వెబ్ సైట్ www.tomcom.telangana.gov.in లో సంప్రదించవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు,



**జనసముద్రం న్యూస్ అక్టోబర్ 10:**
**మంచిర్యాల జిల్లా ప్రతినిధి**

డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఐదవ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంచిర్యాల జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు సాయిని శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, డెమక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ఇంచార్జ్ కోలా శ్రీనివాస్ మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కులకై నిరంతరం పోరాటం కొనసాగిస్తున్నట్టు, డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు సంఘాన్ని బలోపేతం చేస్తున్నట్టు తెలిపారు, ఈ కార్యక్రమంలో డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి తాళ్లపల్లి రమేష్ గౌడ్, జర్నలిస్టులు సిరిపురం మధుకర్, రాజశేఖర్, మంతెన సతీష్, మధు చారి పాల్గొన్నారు

# ఈ నెల 13వ తేదీ నుండి ప్రజావాణి కొనసాగింపు , మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10:**



2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో నిలిపివేసిన ప్రజావాణి కార్యక్రమం ఈ నెల 13వ తేదీ నుండి యధావిధిగా కొనసాగించడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం యధాతథంగా నిర్వహించడం జరుగుతుందని, అర్జీదారులు, ప్రజలు ఈ విషయాన్ని గమనించి తమ సమస్యల పరిష్కారం కొరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# ఈ నెల13న ఉచిత హోమియోపతి వైద్య శిబిరం , మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,



**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధిఅక్టోబర్ 10 :**

జాతీయ ఆయుష్ పథకంలో భాగంగా ఈ నెల 13వ తేదీన ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్న హెూమియోపతి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో ఆయుష్ శాఖ, వైద్య శిబిరం ఇంచార్జ్ డా. సిహెచ్. స్పందన శిబిరానికి సంబంధించిన కరపత్రాన్ని మంచిర్యాలజిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ , మాట్లాడుతూ జాతీయ ఆయుష్ పథకం క్రింద ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉచిత హెూమియోపతి వైద్య శిబిరం, ఆరోగ్య అవగాహన సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వీణవంక ఎస్సై జన్మదినం సందర్భంగా అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి లో అన్నదానం





**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా వీణవంక అక్టోబర్ 10**

కరీంనగర్ జిల్లా, వీణవంక మండలం, మల్లారెడ్డిపల్లి గ్రామంలో గల పెద్దమ్మ తల్లి దేవాలయంలో గత 34 శుక్రవారాలుగా జరుగుతున్న అన్నప్రసాద వితరణ కార్యక్రమం శుక్రవారం రోజున వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి జన్మదినం మరియు గోనెల హర్షిత్ జన్మదినం సందర్భంగా వారి కుటుంబ సభ్యులు శుక్రవారం రోజు పెద్దమ్మతల్లి దేవాలయంలో 34 వ శుక్రవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్&అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతూ ఇక్కడ స్వయంభు వెలసిన పెద్దమ్మ తల్లి భక్తుల కోరిన కోరికలు తీర్చే ఇలవేల్పుగా కొలువబడుతుందని,

ఈ ఆలయ ఆవరణలో ఎలాంటి పేపర్ ప్లేట్లు గాని, ప్లాస్టిక్ గ్లాసులు గాని, వాడకుండా మోదుగాకులలో భోజనాలు వడ్డిస్తు, పర్యావరణాన్ని రక్షిస్తున్నామని తెలియజేసినారు. అనంతరం రాత్రి 8 గంటల నుండి 10 గంటల వరకు గణేష్ కళాబృందం వారి చే భజన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలియజేశారు.

# విద్యుత్ కు అంతరాయం సుజాతనగర్ టౌన్ వేపలగడ్డ రామన్నపాలెం గ్రామాల ప్రజలు సహకరించాలి :సుజాతనగర్ కరెంటు ఏఈ

**జనసముద్రం న్యూస్ అక్టోబర్:10**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల కేంద్రంలోని కరెంట్ సబ్ స్టేషన్ ఏరియా వద్ద విద్యుత్తు కరెంటు అధిక లోడు వైర్లు మెయింటెనెన్స్ చేసే క్రమంలో విద్యుత్ కు అంతరాయం ఏర్పడుతుందనివేపలగడ్డ రామన్నపాలెం సుజాతనగర్ టౌన్ సంబంధించిన ప్రజలు సహకరించాలని సుజాతనగర్ కరెంటు ఏఈ జి కిషన్ అన్నారు సబ్ స్టేషన్ లోని మరమ్మత్తులు మెయింటెనెన్స్ కారణంగా అలాగే పక్కనే ఉన్నటువంటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల మీదుగా అధిక లోడు పదకొండు కెవి విద్యుత్ లైను స్కూల్ భవనం పై నుండి ఉన్నటువంటి అధిక లోడు కరెంటు వైర్లను తొలగించి ప్రక్కనే ఏర్పాటుచేసిన స్తంభాల ద్వారా మరొక స్థానానికి మార్చటం జరుగుతుందని ప్రజలు ఉదయం తొమ్మిది గంటల ముప్పై నిమిషాల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ కు అంతరాయం కలుగుతుంది అన్నారు ప్రజలు సహకరించాలని ఒక ప్రకటనలో తెలిపారు

# పంచాయితీ ఈవో దుశ్చర్యలకు నిరసనగా గాంధీ మహాత్ముని విగ్రహం వద్ద నిరసన తెలిపిన పురోహితులు.

**జనసముద్రం న్యూస్ అక్టోబర్ 10**
**బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం**






దివ్య క్షేత్రం భద్రాద్రి దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధి చెందింది . ఈ క్షేత్రంలో పవిత్ర గోదావరి నది దక్షిణంగాప్రవహిస్తూపితృముక్తిక్షేత్రంగాపేరుగాంచిన ది.ఉభయ తెలుగు రాష్ట్రాలు, చత్తీస్గడ్, ఒరిస్సా రాష్ట్రాల నుండి వేలాదిమంది భక్తులు శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దర్శనం కోసం భద్రాచలం వచ్చిన భక్తులు, పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానాలు చేస్తారు. తమ పితృదేవతలకు శ్రద్ధ కర్మలు ఆచరిస్తారు. మరీ ముఖ్యంగా మరణించిన తమ పితృ మాతృదేవతల చితా భస్మాలను పుణ్య గోదావరి నదిలో నిమజ్జనం చేసి తమ పెద్దలకు ఆత్మ శాంతి లభిస్తుందని నమ్ము తారు. ఇదిఇలా ఉండగా హైందవ సాంప్రదాయ వ్యతిరేకిగా కనిపిస్తున్న భద్రాచలం గ్రామపంచా యతీఈవో గత పది రోజులుగా భక్తుల నది స్నానాలను అడ్డగిస్తూ తమ పితృదేవతల చితా భస్మాలను స్నాన ఘట్టాల వద్ద పూజలు జరిపించకుండా అడ్డుకుంటూ భక్తులను మరియు పురోహితులను ఇబ్బందులకు గురి చేయడం జరుగుతోంది. ఇలా జరగడంతో భక్తులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు.

గత పది రోజులుగా తమ విధులకు ఆటంకాలు కల్పిస్తున్నభద్రాచలంగ్రామపంచాయతీకార్యనిర్వాహణాధికారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారంగాంధీవిగ్రహం వద్ద తమ నిరసన తెలిపారు. ముందుగామహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి తమకు సంబంధం లేని మత సంబంధ వ్యవహారంలో జోక్యం చేసుకుంటూ, భక్తులను, పురోహితు లను ఇబ్బందులు పెడుతున్న గ్రామపంచాయతీ ఈవో మొండివైఖరి నశించాలని, ఈఓపై చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు.

ఈ కార్యక్రమంలో పురోహిత సంఘం అధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శి, ఇతర పురోహితులు పాల్గొన్నారు.

# ఐసిడిఎస్ పోషణ అభియాన్ కార్యక్రమం అంగన్వాడి సెంటర్-1లో విజయ ఆధ్వర్యంలో నిర్వహణ







**జనసముద్రం న్యూస్ 10 అక్టోబర్ ఎల్కతుర్తి మండలం**

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్-1లో శుక్రవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా సూపర్ వైజర్ ప్రసన్న మాట్లాడుతూ .పోషణ అనేది పిల్లలు, యుక్తవయస్క బాలికలు, గర్భిణీలు, బాలింతల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు భారత ప్రభుత్వం 2018 మార్చి 8న ప్రధానమంత్రి చేత ప్రారంభించిన ఒక ముఖ్యమైన కార్యక్రమమని తెలిపారు.

ప్రతి సంవత్సరం సెప్టెంబర్ నెలను పోషకాహార వారోత్సవాలుగా నిర్వహిస్తున్నామని చెప్పారు. ఆహారమే ఆరోగ్యం. కాబట్టి ఆకుకూరలు, పల్లీలు, బెల్లం, నువ్వులు, రాగులు, సజ్జలు, పాలు, గుడ్లు, అలాగే కాలానుగుణంగా దొరికే పండ్లను తీసుకోవాలి,అని సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ విజయ, ఏఎన్ఎం స్వరూపరాణి, ఆశా వర్కర్ రజిత, సుకన్య, అశ్విని, రూప, జ్యోతి, భాగ్య, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# మానసికంగా దృఢంగా ఉండగలిగితే ప్రపంచాన్ని కూడా జయించవచ్చు.




**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 10**

మల్కాజిగిరి:-ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహణ ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మల్కాజిగిరి జి.కె. ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "మానసికంగా దృఢంగా ఉండగలిగితే ప్రపంచాన్ని కూడా జయించవచ్చు. శారీరక అంగవైకల్యం ఒక పరిమితి కావచ్చు గాని, మానసిక బలానికి ఎలాంటి అవరోధం ఉండదని ఎందరో ప్రతిభావంతులు ఇప్పటికే నిరూపించారు. క్రీడా రంగంలోనైనా, రాజకీయాల్లోనైనా లక్ష్యాన్ని సాధించాలంటే మానసికంగా ధృడంగా ఉండటం అత్యవసరం," అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వాహకులను అభినందించిన ఎమ్మెల్యే- "జనాల్లో మానసిక ఆరోగ్యం పట్ల అవగాహన పెంచే కార్యంలో భాగస్వాములమవడం గర్వకారణం. ప్రజలకు ఎలాంటి సహాయసహకారాలు అవసరమైనా, నేను అందుబాటులో ఉంటాను" అని హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో ముఖ్యంగా పాల్గొన్నవారు:ప్రోగ్రామ్ చైర్మన్ లయన్. ప్రొఫెసర్ పఠాన్ ఉమర్ ఖాన్ తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ మోత్కురి రామచందర్ ప్రముఖ సైకియాట్రిస్ట్ డా. దొంతుల ప్రవీణ్ టి పి ఏ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షురాలు అలియా పర్వీన్

కో ఆర్డినేటర్‌లు జగదీష్, ప్రీతి, అర్పిత, వర్షిత మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్

బీఆర్ఎస్ నాయకులు జీకే హనుమంతరావు, కరంచంద్, జె.కే సాయి గౌడ్, సర్వే నరేష్, నవీన్, రఘుపతి రెడ్డి, రాజేష్ గౌడ్, నరేష్,వాసు తదితరులు పాల్గొన్నారు.

# టా ప్ర ఆధ్వర్యంలో కరీంనగర్ కలెక్టరేట్ ముందు ధర్నా

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా అక్టోబర్ 10**




నేషనల్ కోఆర్డినేషన్ కమిటీ ఆఫ్ పెన్షనర్స్ అసోసియేషన్ (ఎన్సిసిపిఏ) మరియు ఫోరం ఆఫ్ సివిల్స్ పెన్షనర్స్ అసోసియేషన్( ఎఫ్ఓ సిపిఏ) పిలుపుమేరకు అఖిల భారత స్థాయిలో జరుగుతున్న పెన్షనర్స్ హక్కుల పోరాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజు తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ ఆధ్వర్యంలో కరీంనగర్ కలెక్టరేట్ ముందు పెన్షనర్ల ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి మెమోరాండమును జిల్లా రెవెన్యూ అధికారి బి వెంకటేశ్వర్లు కరీంనగర్ కి అందించారు. ఇట్టి ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి టా ప్ర కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము మార్చి 2025లో కేంద్ర పౌర సేవలు సిసిఎస్ ( పెన్షన్స్) సవరణలు-ఆర్థిక బిల్లు 2025 ఆమోదిస్తూ పెన్షనర్లను ఇబ్బందికి గురి చేసే విధంగా యాంటీ పెన్షనర్స్ వాలిడేషన్ క్లాసును తీసుకువచ్చి పెన్షనర్లను రెండు విధాలుగా విభజించే కుట్ర చేయడం పట్ల పట్ల తీవ్ర వ్యతిరేకతను వ్యక్తం చేశారు. పెన్షనర్స్ హక్కులను కాలరాచే ఈ యాంటీ పెన్షనరీ వాలిడేషన్ ఆర్థిక బిల్లును వెంటనే రద్దుచేసి రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రకారము సుప్రీంకోర్టులో డి ఎస్ నకారా 1982లో పెన్షనర్స్ హక్కులను సాధించిన విధంగా పెన్షనర్ హక్కులను కాపాడాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఈపీఎఫ్ పెన్షనర్స్ కు కనీస పెన్షన్ 15000 చెల్లించాలని కోరారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వము ఏప్రిల్ 2024 నుండి పదవీ విరమణ పొందిన పెన్షనర్స్ పెర్షనరీ బెనిఫిట్స్ అందక కోర్టుకు వెళ్లినప్పటికీ పెన్షనరీ బెనిఫిట్స్ అందించకుండా పై రవి ద్వారా వెళ్లిన వారికి మాత్రమే నిధులు మంజూరు చేయడం పట్ల అసహనాన్ని వ్యక్తం చేస్తూ వెంటనే పెన్షనర్లు అందరికీ పెరిషనరీ బెనిఫిట్స్ నిధులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కూడా డిమాండ్ చేశారు. కార్యక్రమములో ట ప్రా కరీంనగర్జిల్లా కోశాధికారి ఇరుమళ్ళ తిరుమలయ్య, నాయకులు తాటిపాముల కనకయ్య, నల్ల ప్రభాకర్ రెడ్డి ,గౌరీశెట్టి సాంబయ్య, చౌ ల్లేటి మల్లారెడ్డి ,అరుకాల చంద్రమౌళి ,భారత ప్రభాకర్ పోచ మల్లు ,కొంండ రాజయ్య ,తదితరులు పాల్గొని ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# రీడ్స్ సి ఎస్ డబ్ల్యూ నిర్మల ఆధ్వర్యంలో.. "ప్రపంచ బాలికల దినోత్సవం"...!!

**- కడప మున్సిపల్ హైస్కూల్లో 500 మంది విద్యార్థులు కు బాల్య వివాహాల గురించి లైంగిక వేధింపులు గురించి అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం.!!**




**అన్నమయ్య జిల్లా అక్టోబర్ 11 జనసముద్రం న్యూస్**
కడప జిల్లా కడప మున్సిపల్ హైస్కూల్ లో ప్రపంచ బాలికల దినోత్సవం ను( వరల్డ్ గర్ల్స్ చిల్డ్రన్స్ డే)11-10-2025 ను పురస్కరించుకొని ముందస్తు10-10-2025 న కార్యక్రమాలు రీడ్స్ ఎన్జీవో ఆధ్వర్యం లో కడప మున్సిపల్ హైస్కల్ లో నిర్వహించడం జరిగింది ఈకార్యక్రమంలో మహిళా పోలీసు మరియు స్కూల్ హెడ్మాస్టర్ ముబీన రెహానా మరియు స్కూల్ ఉపాధ్యాయులు మరియు స్కూల్ విద్యార్థినులు 500 మంది పాల్గొనినారు ఈకార్యక్రమంలో బాలికలకు ఎస్సే రైటింగ్ కాంపిటేషన్ కండక్ట్ చేసి ప్రథమ ద్వితీయ తృతీయ విద్యార్థినులను ఎంపిక చేసి వారికి బహుమతులు ప్రదానం కార్యక్రమం చేశారు రెడ్ క్రాస్ సి డబ్ల్యూ ఎస్ కీర్తివర్ధన్ బాలికలకు ఈరోజు ప్రాముఖ్యత గురించి వారు తెలుసుకోవాలని బాల్యవివాహాలు ,మరియు ,లైంగిక వేదింపులు పైన అవగాహన చేయగా మహిళాపోలీసు ప్రత్యూష మాట్లాడుతూ టోల్ ఫ్రీ నెంబర్ 1098 గురించి పిల్లలకు వివరించారు.. రెడ్స్ సి ఎస్ డబ్ల్యూ నిర్మల బాలికలు చాలా చలాకి గావుంటూ, వుండాలని వీరికి సంభందించిన చట్టాలు తెలుసుకోవాలని చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ 2006 మరియు ఫోక్స్ యాక్ట్ 2012 గురించి అవగాహన చేసినారు హెడ్మాస్టర్ మాట్లాడుతూ రెడ్స్ వారు ఇటువంటి కార్యక్రమాలు ఇంకా చాలా చేసి బాలబాలికల కు అవగాహన చేయించాలని కోరారు కార్యక్రమం లో చివరిగా విద్యార్థినులు అందరి తో రెడ్స్ సిబ్బంది బాల్య వివాహా వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు.

# గ్రామాల అభివృద్ధి అంటేనే ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు .

**జనసముద్రం న్యూస్ అక్టోబర్ 10**
**ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల ప్రతినిధి.**
ద్వారకాతిరుమల మండలం జాజులకుంట గ్రామం లో ఎన్నో ఏళ్లుగా కలగా మిగిలిపోతున్న గ్రామంలోని డ్రైనేజ్ వ్యవస్థను అస్తవ్యస్తంగా మిగిలిపోయింది.దానికి కార్యరూపం దాల్చి పక్కా డ్రైన్ నిర్మాణం చేపట్టి గ్రామంలో పారిశుద్ధ్యం లోపించకుండా ఉండటానికి గ్రామ పార్టీ అధ్యక్షులు సాయిల రమేష్, ద్వారకాతిరుమల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ ద్వారా గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ని మా గ్రామాభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జిల్లా పరిషత్ నిధుల నుంచి 38 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించి పని పూర్తి చేశారు. అలాగే గ్రామంలో మౌలిక వసతుల కల్పనలో మారుమూల గ్రామంగా ఉన్న జాజులకుంట గ్రామానికి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ 200kv గల మంజూరు చేసి పనులు పూర్తి చేసి మరియు సిమెంట్ రహదారి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు మంజూరు చేసి పనులు పూర్తి చేశారు.మంచినీటి వాటర్ ట్యాంక్ కి సుమారు1 లక్ష రూపాయలు తో మెట్లు నిర్మాణం చేసి పూర్తి గా మరమ్మతులు చేశారు. గ్రామ అభివృద్ధికి 25 లక్షల రూపాయల పనులకు మంజూరు అయినవి వాటిని కూడా త్వరగా పనులు ప్రారంభించి పూర్తి చేస్తాం.గ్రామం లో ప్రతి అభివృద్ధి పనిని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు , ద్వారకాతిరుమల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ ప్రత్యేక కృషితో గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు.అడిగిన వెంటనే మా గ్రామానికి నిధులు కేటాయించిన



సభ్యులుమద్దిపాటి వెంకటరాజు కి గ్రామస్తులందరూ ఎమ్మెల్యేకిరుణపడిఉంటామని కృతజ్ఞతలు తెలిపారు.

# గన్నవరం నియోజకవర్గంలో పది క్రికెట్ బాక్సులు ఏర్పాటు : యార్లగడ్డ





**గన్నవరం : నియోజకవర్గ జన సముద్రం ప్రతినిధి సురేష్**
యువతకు క్రీడా సౌకర్యాలు కల్పించడంలో భాగంగా గన్నవరం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో 10 క్రికెట్ బాక్సులు ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. రాష్ట్రంలోనే తొలిసారి గన్నవరం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో రూ.13.5 లక్షల ఖర్చుతో నూతనంగా ఏర్పాటు చేసిన క్రికెట్ బాక్సును శుక్రవారం రాత్రి ఎమ్మెల్యే వెంకట్రావ్ ప్రారంభించారు.
ఈ సందర్భంగా కొద్దిసేపు క్రికెట్ ఆడిన యార్లగడ్డ యువతను ఉత్సాహపరిచారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గ్రామాల్లో క్రికెట్ బాక్సులు ఏర్పాటు చేయడం ద్వారా ప్రభుత్వ స్థలాలను కాపాడటం తో పాటు గ్రామపంచాయతీకి ఆదాయం సమకూరుతుందన్నారు.
గన్నవరం నియోజకవర్గంలో యువతను క్రీడా రంగంలో ప్రోత్సహించేందుకు రాబోయే మూడు నెలల కాలంలో 10 గ్రామాల్లో క్రికెట్ బాక్సులు ఏర్పాటు చేస్తామని, మరి కొన్నిచోట్ల ప్రభుత్వ స్థలాల్లో వాలీబాల్, షటిల్, కబడ్డీ కోర్టులను ఏర్పాటు చేసేందుకు యోచిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోనే తొలిసారిగా గన్నవరం ఏర్పాటు చేసిన ఈ ప్రయోగం విజయవంతమైతే రాష్ట్రంలో 175 నియోజకవర్గాలలో అమలుపరిచే అవకాశం ఉందన్నారు. నామమాత్రపు ఫీజు తో ఈ క్రికెట్ బాక్సుల్లో క్రికెట్ ఆడుకునేందుకు వీలుంటుందని క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా యార్లగడ్డ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, గ్రామ సర్పంచ్ నిడమర్తి సౌజన్య, గన్నవరం, బాపులపాడు మండల టిడిపి అధ్యక్షులు వరుసగా గూడపాటి తులసి మోహన్, దయ్యాల రాజేశ్వరరావు, వైస్ ఎంపీపీ కొమ్మరాజు సుధీర్, టిడిపి నాయకులు ఆళ్ల గోపాలకృష్ణ, మేడేపల్లి రామ, బోడపాటి రవి, జాస్తి శ్రీధర్, కొండేటివెంకటేశ్వరరావు, మద్దినేని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఏఆర్ సిబ్బంది సంక్షేమానికి కృషి: సమస్యలుంటే నేరుగా నాదృష్టికి తీసుకురండిలి- ఎస్పీ ధీరజ్ కునుబిల్లి





**రాయచోటి , జనసముద్రం న్యూస్ అక్టోబర్ 10:**
అన్నమయ్య జిల్లా పోలీసు శాఖలో అంతర్గత క్రమశిక్షణతో పాటు, సిబ్బంది సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారు స్పష్టం చేశారు. శుక్రవారం జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో ఆర్మడ్ రిజర్వ్ (ఏఆర్) సిబ్బంది నుండి వీక్లీ పరేడ్ లో భాగంగా గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం నిర్వహించిన "దర్బార్" లో ఆయన ముఖ్యంగా ఆరోగ్య పరిరక్షణ (ఫిజికల్ ఫిట్‌నెస్), సంక్షేమం మరియు వృత్తి నైపుణ్యం అంశాలపై దృష్టి సారించి కీలక ఆదేశాలు, సూచనలు జారీ చేశారు.
ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....
సిబ్బంది తమ ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి. యోగా, ధ్యానం, వ్యాయామం ద్వారా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటూ, మరింత ఉత్సాహంతో విధులను సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు.
ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి. అలాగే,వాహన ఇన్సూరెన్స్ గడువును ఎప్పటికప్పుడు రెన్యూవల్ అయ్యేలా చూసుకోవాలని ఆదేశించారు.
ఏఆర్ సిబ్బందికి ఏమైనా సమస్యలుంటే వాటిని నేరుగా తన దృష్టికి తీసుకురావాలని ఎస్పీ కోరారు. వాటిని పరిశీలించి, పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు.
నిరంతర విధుల్లో ఉండే సిబ్బంది, దొరికిన విరామ సమయాన్ని సద్వినియోగం చేసుకుని తప్పనిసరిగా కుటుంబ సభ్యులతో గడపాలి అని సూచించారు.
సిబ్బందిలో మానసిక ఉల్లాసం మరియు ఉత్సాహాన్ని పెంచడానికి క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.
ప్రతి ఒక్క ఏఆర్ సిబ్బంది క్రమశిక్షణ, అంకితభావంతో విధులు నిర్వర్తించి, రాష్ట్రంలో అన్నమయ్య జిల్లా ఏఆర్ విభాగానికి ప్రత్యేక స్థానం కల్పించాలని ఆకాంక్షించారు.
వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకునేందుకు వీలుగా, వివిధ అంశాలపై నిపుణులతో రిఫ్రెషర్ కోర్సులు నిర్వహించనున్నామని వివరించారు.
దర్బార్అనంతరం ఎస్పీ సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.
వారి సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.
ముఖ్యంగా ఎస్కార్ట్ విధులు నిర్వహించేవారు అత్యంతఅప్రమత్తంగాఉండాలనిగట్టిగాఆదేశించారు.
ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం. వెంకటాద్రి , ఆర్ఐ ఎం. పెద్దయ్య, ఆర్ఎస్ ఐలు, ఇతర ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# కంప చెట్లను తొలగించండి సారూ...

**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, అక్టోబర్ 10:**



తారు రోడ్డు కి ఇరువైపులా పెరిగిన కంప చెట్లను నరకండి సారూ... అంటూ పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని పట్లవీడు, యర్రబాలెం, ముటుకూరు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. మాచర్ల నుండి ఆర్టీసీ వారు మండాది, పట్లవీడు, యర్రబాలెం, ముటుకూరు వరకు ప్రతి రోజూ 7 ట్రిప్ లు ఆర్టీసీ బస్ ను నడుపుతున్నారు. అయితే మండాది నుండి పట్లవీడు, యర్రబాలెం వరకు ఉన్న తారు రోడ్డు కి ఇరువైపులా కంప చెట్లు పెరిగి బస్ వెళ్ళేటప్పుడు తగిలి ప్రయాణీకులు గాయపడుతున్నారు. ఒక వేళ ఎదురుగా ఏదైనా ఆటో గానీ, ట్రాక్టర్ గాని వస్తే బస్ సైడ్ ఇవ్వాలంటే కంపచెట్లు తగులుతున్నాయి. దీంతో ఈ రోడ్డు గుండా ప్రయాణం సాగించాలంటే వాహనదారులు నరకయాతన పడుతున్నారు. దయచేసి ప్రభుత్వాధికారులు స్పందించి రోడ్డు కి ఇరువైపులా పెరిగిన కంప చెట్లను తొలగించాలని పట్లవీడు, యర్రబాలెం, ముటుకూరు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# తల్లి దండ్రుల ఆకాంక్షలను నిజం చెయ్యాలి.





**అక్కిరెడ్డిపల్లె జనసముద్రం న్యూస్ అక్టోబర్ 10**
విద్యార్థులు సక్రమమైన పద్ధతిలో,ప్రణాళికాబద్ధంగా చదివి తల్లిదండ్రుల ఆకాంక్షలను నిజం చెయ్యాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలసుబ్రమణ్యం పేర్కొన్నారు. శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయేఎఫ్. ఏ 2 పరీక్షలలో ప్రతి విద్యార్థి ఇష్టపడి చదివి అత్యున్నత ఫలితాలను సాధించాలన్నారు.
అనంతరం ఫార్మ్ మెటివ్ అసెస్మెంట్ 1లో ప్రతిభ కనబరచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. ఈకార్యక్రమంలోఉపాధ్యాయులు రమణ,ప్రమీల, సాయిమల్లిక, వాజిద,తదితరులు పాల్గొనారు.

# శ్రీ వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి దాత.




**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా అక్టోబర్ 10 ద్వారకాతిరుమల ప్రతినిధి.**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి శుక్రవారం ఉదయం పెదపాడు మండలం నాయుడు గూడెం వాస్తవ్యుల గారపాటి సాంబమూర్తి 1,11,000/-రూపాయలు ఆలయ కార్యాలయంలో జమ చేశారు. దాతలకి దేవస్థానం సూపర్నెంట్ కె.వి. దుర్గా ప్రసాదు విరాళం బ్రాండు ను అందజేసి దాత కుటుంబానికి స్వామివారి ప్రత్యేక దర్శనాన్ని కల్పించారు.

# వైసీపీ నాయకత్వంలో నిరసన పోస్టర్ ఆవిష్కరణ



**గన్నవరం నియోజకవర్గం**
**( జన సముద్రం ప్రతినిధి సురేష్) అక్టోబర్ 10**
బాపులపాడు మండలం, ఆంధ్రప్రదేశ్ లోని17మెడికల్ కాలేజీ ప్రైవేటీ కారణ కు వ్యతిరేకంగా బాపులపాడు మండలం బాపులపాడు గ్రామం లో వైయస్సార్ మండల పార్టీ అధ్యక్షులు నక్క గాంధీ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమ పోస్టర్ ఆవిష్కరణ ఈ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలోఎంపీపీ నగేష్ జెడ్పిటిసి కొమరవల్లి.గంగాభవాని ,వైస్ ఎంపీపీ చందు రమాదేవి శ్రీనివాసరావుపలువురు వైస్సార్సీపీ నాయకులు అవిరినేని శేషగిరి ,వీరవల్లి గ్రామ పార్టీ ప్రెసిడెంట్ గూడవల్లి సుధాకర్ కార్యకర్తలు నాయకులు గ్రామ సర్పంచులు ఎంపిటీసీలు గ్రామ పార్టీ ప్రెసిడెంట్ జిల్లా నాయకులు కోడెబోయిన బాబీ ,గుడిసె రాజు ,కొడాలి ప్రభాకర్ రావు ఊస జై ప్రసాద్ , దేవినేని కిషోర్ ,మద్దాల కిన్ను, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా, నియోజకవర్గ, మండల హోదాల్లో ఉన్న నాయకులు ఎంపీటీసీలు. గ్రామ సర్పంచులు .గ్రామ వార్డ్ నెంబర్లు. గ్రామ పార్టీ అధ్యక్షులు. గ్రామ పార్టీ కన్వీనర్లు. సచివాలయం కన్వీనర్లు. బ్యాంకు ప్రెసిడెంట్లు. గ్రామ కమిటీ సభ్యులు. కార్యకర్తలు, అభిమానులకు ప్రజా ఉద్యమ పోస్టర్ ఆవిష్కరణ కు విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# జిల్లా స్థాయి క్రీడాపోటీలలో ప్రతిభకనబరిచిన పినపాక జోనల్ జట్టు విద్యార్థులు.

**పినపాక,జనసముద్రం న్యూస్, అక్టోబర్ 10.**




భద్రాద్రికొత్తగూడెం జిల్లాస్థాయి క్రీడాపోటీలు ప్రకాశంస్టేడియంలో ఈ నెల ఎనిమిది, తొమ్మిదోవ తేదీలలో జరిగాయి. ఈ క్రీడా పోటీలలో అండర్-14 బాలుర క్రీడా విభాగంలో పినపాక జోనల్ జట్టు అద్భుత ప్రతిభకనబరిచి తృతీయ స్థానం కైవసం చేసుకుంది.పినపాక జోనల్ జట్టులో జిల్లాపరిషత్ ఏడూళ్ల బయ్యారం విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి జట్టువిజయంలో కీలక పాత్ర పోషించారు.బాలుర అండర్-14 ఖోఖో విభాగంలో కూడా తృతీయ స్థానాన్ని కైవసం చేసుకోవడం విశేషం.ఈ సందర్భంగా జిల్లాపరిషత్ ఏడూళ్ల బయ్యారం పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కె తిరుపతి రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు వీరన్న,ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీ నెరవేర్చాలి, భీమారంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో బంద్,




**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10:**
తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టడంతో రాష్ట్రంలోని బీసీ వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడం ద్వారా రాష్ట్రంలో అధికారం లోకి రావడం జరిగిందని బీసీ సంఘాల నాయకులు అన్నారు, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ విషయంలో హైకోర్టు స్టే విధించడంతో బీసీ సంఘాల నాయకులు భీమారం బంద్ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు,
ఈ కార్యక్రమంలో బిసి సంఘాల నాయకులు పాల్గొన్నారు

sPublished by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram